http://www.agnidharanews.com

# అగ్నిధార

విశాల నిష్పు కణిక

బుధవారం 27 నవంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివి, ఓడితే ట్యాంపరింగా?



- కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం
- ఎన్నికల అవకతవకలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన విధానం రూపొందించాలని పిటిషన్
- ప్రస్తుతం లేవనెత్తుతున్న సమస్యలకు బ్యాలెట్ పేపర్ల ఓటింగ్ సమర్థవంతమైన, ఆచరణకు యోగ్యమైన పరిష్కారం కాదు
- బ్యాలెట్ విధానాన్ని అనుసరించినంత మాత్రాన అవినీతి ఆగిపోతుందని అనుకుంటున్నారా?
- దీనిపై ధర్మాసనం తిరిగి కేఏ పాల్‌ను నిలదీసిన సుప్రీం

## దేశంలోనే మొదటి సారిగా ఇలా చేస్తున్నాం..



- బీజేపీ, ఆర్ఎస్ఎస్ వాళ్లు వాళ్ళకి అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారు
- రాహుల్ గాంధీ అదరకుండా బేధరకుండా... రాజ్యాంగాన్ని కాపాడాడానికి ముందుకొచ్చాడు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ

బీజేపీ ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా కాల రాసిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ భవన్ సంవిధాన్ దివాస్ సభలో ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బీజేపీ మార్చాలని ప్రయత్నాలు చేసిందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ వాళ్లు వాళ్ళకి అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ - మిగతా3లో



## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందిని రిక్రూట్ చేశాం

- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- ఇది అంతకుముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని
- ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయి
- రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తాం

# ఆ మాటకు కట్టుబడి ఉన్నాం



- ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నాం
- ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారు.
- కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్
- రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉంది
- రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నాం

ఢిల్లీ

తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల - మిగతా3లో

## రూ. 24 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

- 120 కిలోల నిషేధిత ఎఫెడ్రిన్ మెఫెడ్రోన్ సింథటిక్ డ్రగ్స్ స్వాధీనం
- రెండు హ్యుందాయ్, వర్ణ కార్లతోపాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం





## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ ఖాయం

- అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం
- అధికారులకు కేటీఆర్ హెచ్చరిక
- కాంగ్రెస్ అక్రమాలు, అవినీతిని బయటపెడతామని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత వచ్చిందన్న కేటీఆర్
- తెలంగాణలో 'ఆర్ఎస్' బ్రదర్స్ పాలన నడుస్తోందని ఎద్దేవా
- సిరిసిల్ల కలెక్టర్‌కు కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అక్రమాలు, అవినీతిని బయటపెడతామని, బీఆర్ఎస్ పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎవరెవరు ఏం చేస్తున్నారో అన్నీ రాసుకుంటున్నామని... అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని అధికారులను హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈ నెల 29న నిర్వహించ తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి సన్నాహక కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు. - మిగతా3లో

## ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదు

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఏం చేసినా సరే.. ఇది చేసి తీరుతా..
- తెలంగాణలో జరుగుతున్న కులగణన ప్రక్రియ అధికారులు రూపొందించిన ప్రక్రియ కాదు...ఇది ప్రజా ప్రక్రియ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఏం చేసినా సరే కుల గణన ద్వారా రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితి ఎత్తివేస్తాం
- కుల గణన అనేది తాను పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చేసిన హామీ






## రష్యా అధీనంలోని అణు ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తీవ్రం
- 24 గంటల వ్యవధిలో ఐదు సార్లు డ్రోన్ దాడులు జరిగాయన్న రష్యా
- అణు ప్లాంట్ పరిపాలనా భవనం దెబ్బతిందని వెల్లడి

## భూసేకరణ త్వరగా చేస్తే పనులు చేపడతాం

- రేవంత్ రెడ్డికి రామ్మోహన్ నాయుడు హామీ
- ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన తెలంగాణ సీఎం
- వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి
- భద్రాద్రి కొత్తగూడెంలో విమానాశ్రయం కావాలన్న సీఎం
- నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్న రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీ

ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి - మిగతా3లో

## జర్నలిస్ట్ ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరం

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరం

# ప్రచారం నుంచి ఎంపీ వరకు : ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ :** 2 దశాబ్దాల క్రితం గాంధీ – నెహ్రూ కుటుంబం వారసురాలిగా పాలిటిక్స్‌కు పరిచయమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో బరిలో నిలిచి రికార్డు విజయం అందుకున్నారు. కేరళ వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో సమీప అభ్యర్థిపై 3.94 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64 లక్షల ఓట్ల మెజార్టీని దాటేసి చరిత్ర సృష్టించారు. ప్రచారంలో ప్రజలతో నిరంతరం మమేకమవుతూ 'తానో ఫైటర్' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు బలంగా నిలిచాయి. 'ప్రజా ప్రతినిధిగా ఈ ప్రయాణం కొత్తేమో కానీ.. ప్రజల తరఫున పోరాటం నాకు కొత్త కాదు. 30 ఏళ్లు గృహిణిగా పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయని నేను.. ఇప్పుడు మీ సమస్యలపైనా అలాగే పోరాడుతాను. నేనో ఫైటర్.. మీ తరఫున బలమైన గొంతుకనవుతా..' అని ఆమె చేసిన వ్యాఖ్యలే ప్రజలను ఆమె దగ్గరకు చేర్చాయి.



1998 జనవరి 26న తన తల్లి సోనియాగాంధీతో కలిసి తమిళనాడులోని ఓ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక పాల్గొన్నారు. 'అందరూ కాంగ్రెస్‌కు ఓటెయ్యండి.' అంటూ తమిళంలో మాట్లాడిన ఒక్క వ్యాఖ్యమైనా ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. తల్లి సోనియాకు అడ్వైజర్‌గా ఉంటూ తల్లికి రాజకీయ ప్రసంగాల్లో సాయం చేశారు.

2004లో తొలిసారిగా ప్రియాంక రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ తరఫున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. యూపీ వెలుపల కొన్ని చోట్ల ర్యాలీల్లోనూ కనిపించారు. అయితే, ఆమె యాక్టివ్ పాలిటిక్స్‌లోకి మాత్రం 2019లోనే అడుగుపెట్టారు. ఆ ఏడాది జనవరిలో ఆమె యూపీ తూర్పు విభాగానికి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాది మొత్తం యూపీకి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2019లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి రాహుల్ గాంధీ వైదొలగగా.. ఆ టైంలో ప్రియాంక బాధ్యతలు చేపట్టాలని డిమాండ్లు వినిపించాయి. అయితే, వాటిని ఆమె సున్నితంగా తిరస్కరించారు. అనంతరం 2022లో యూపీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యతలను నిర్వర్తించారు.


యూపీలో కాంగ్రెస్ ఓటమి తర్వాత 2022 చివర్లో జరిగిన హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలతో ప్రియాంక యావత్ దేశం దృష్టినే ఆకర్షించారు. ఆ ఎన్నికల్లో తెరవెనుక ఆమె అన్నీ తానై పార్టీని నడిపించి విజయాన్ని అందించారు.

**బలమైన నేతగా..**

2024, సార్వత్రిక ఎన్నికల ముందు సోనియా గాంధీ ప్రత్యక్ష రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించగా.. ప్రియాంక గాంధీ రాయ్‌బరేలీ నుంచి ప్రత్యక్ష ఎన్నికల అరంగేట్రం చేస్తారని జోరుగా ప్రచారం సాగింది. అయితే, అనూహ్యంగా అక్కడి నుంచి రాహుల్ గాంధీ బరిలోకి దిగారు. 2024 ఎన్నికల నాటికి మోదీకి దీటుగా సమాధానం ఇవ్వగల బలమైన నేతగా ప్రియాంక మారారు. మాటల మాంత్రికురాలిగా, వ్యూహకర్తగా, ప్రజలను ఆకర్షించే ప్రసంగాలతో ప్రచారంలో తనదైన ముద్ర వేశారు. ఈ క్రమంలోనే కేరళ వయనాడ్‌లో తన సోదరుడు రాహుల్ గాంధీ 3.64 లక్షల ఓట్ల మెజార్టీని దాటేసి చారిత్రాత్మక విజయాన్ని అందుకున్నారు.

# వాట్సాప్, జీమెయిల్‌ను వాడకుండా నిషేధించిన ప్రభుత్వం..!

సున్నితమైన అధికారిక దస్త్రాలను వాట్సాప్, జీమెయిల్ వంటి థర్డ్ పార్టీ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించకుండా జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం నిషేధించింది. ఈ మేరకు సాధారణ పరిపాలనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా ప్లాట్‌ఫారమ్‌ల నుంచి డేటా లీక్, భద్రతా ఉల్లంఘనలు పెరిగే ప్రమాదం ఉందని ఉత్తర్వుల్లో పేర్కొంది. వాట్సాప్, జీమెయిల్ వంటి యాప్స్ సున్నితమైన, రహస్య డేటాను నిర్వహించేందుకు వీలుగా రూపొందించలేదని స్పష్టం చేసింది. ఆయా వ్యవస్థలు ప్రభుత్వ కమ్యూనికేషన్‌కు అవసరమైన కఠినమైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని పేర్కొంది. అధికారులు, ఉద్యోగులు థర్డ్ పార్టీ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగిస్తున్న తీరు పాలనా యంత్రాంగం దృష్టికి వచ్చిందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కీలకమైన సమాచారం బయటపడితే భద్రత, సమగ్రతకు తీవ్రమైన ముప్పు కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. థర్డ్ పార్టీ టూల్స్‌తో సున్నితమైన, గోప్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని పంపిన సందర్భంలో అనధికారిక యాక్సెస్, డేటా లీక్, భద్రతా ఉల్లంఘనలు తదితర అనేక సమస్యలకు దారి తీయవచ్చని పేర్కొంది.




సున్నితమైన సమాచారాన్ని నాలుగు కేటగిరిలుగా విభజించారు. టాప్ సీక్రెట్, సీక్రెట్, కాన్ఫిడెన్షియల్, రిస్ట్రిక్టెడ్‌గా విభజించింది. టాప్ సీక్రెట్, సీక్రెట్ డాక్యుమెంట్స్ ఇంటర్నెట్ ద్వారా షేర్ చేయరు. కేవలం ఎస్ఏజీ గ్రేడ్ ఎన్‌క్రిప్షన్‌తో క్లోజ్డ్ నెట్‌వర్క్ ద్వారా మాత్రమే సంబంధిత సమాచారాన్ని పంపనున్నారు. ప్రభుత్వ ఈమెయిల్స్, ప్రభుత్వ ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్(%జ-ణూజ, చీ×జ ఝఅవప్త్ర%)ల కాన్ఫిడెన్షియల్, పరిమితమైన సమాచారాన్ని పంపేందుకు ఉపయోగాలని ప్రభుత్వం సూచించింది. ఈ-ఆఫీస్ వ్యవస్థలో సరైన ఫైర్‌వాల్, వైట్‌లిస్ట్ చేయబడిన ఐపీ అడ్రెస్‌లను ఉపయోగించాలని ఆదేశించింది. రహస్య డేటాపై చర్చిస్తున్న సమయంలో అమెజాన్ ఎకో, యాపిల్ హోమ్‌పాడ్, గూగుల్ హోమ్ మొదలైన డిజిటల్ అసిస్టెంట్ డివైజ్‌లకు దూరంగా ఉండాలని చెప్పింది.

## రష్యా అధీనంలోని అణు ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి



రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం గత కొన్ని రోజులుగా తీవ్రరూపు దాల్చింది. తాజాగా, రష్యా అధీనంలోని అణు ప్లాంట్ పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేపట్టింది. ఈ అణు ప్లాంట్ జపోర్జియా ప్రాంతంలో ఉంది. 24 గంటల వ్యవధిలో ఐదుసార్లు డ్రోన్ దాడి జరిగినట్టు రష్యా వెల్లడించింది. ఉక్రెయిన్ దాడుల్లో ప్లాంట్ పరిపాలన భవనం దెబ్బతిన్నట్టు తెలిపింది. ఈ క్రమంలో, ఉక్రెయిన్ కు చెందిన మూడు డ్రోన్లను కూల్చివేశామని పేర్కొంది. వాస్తవానికి జపోర్జియా ప్రాంతం ఉక్రెయిన్ కు చెందినది. దీన్ని రష్యా ఆక్రమించింది.

# ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే కుల గణన చేపట్టినట్లు లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ తెలిపారు. సంవిధాన్ రక్షన్ అభియాన్‌లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కుల గణన మొదలు పెట్టినట్లు తెలిపారు. కుల గణనలో అడిగే ప్రశ్నలు ఒక గదిలో కూర్చుకుని 15 మంది రూపొందించలేదని..తెలంగాణ ప్రజలే డిజైన్ చేశారని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న కులగణన ప్రక్రియ అధికారులు రూపొందించిన ప్రక్రియ కాదు...ఇది ప్రజా ప్రక్రియ అంటూ వ్యాఖ్యానించారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ ఏ రాష్ట్రం అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఏం చేసినా సరే కుల గణన ద్వారా రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితి ఎత్తివేస్తామని తెలిపారు. కుల గణన అనేది తాను పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చేసిన హామీ అని వివరించారు. కులగణను పాస్ చేసి చూపిస్తానంటూ రాహుల్ గాంధీ ఛాలెంజ్ చేశారు. అందరికి సమాన హక్కు కోసం పోరాడుతున్నట్లు తెలిపారు. కుల గణన ద్వారా ప్రజా సమాచారం తెలుస్తుందని.. కుల గణన ద్వారా పాలసీలు నిర్ణయించబడతాయని వివరించారు.



ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదు

ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు. సంవిధాన్ రక్షక్ అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు.

## కొన్ని గ్యారెంటీలను నిలిపేయాలన్న సొంత పార్టీ ఎమ్మెల్యేపై డీకే శివకుమార్ ఆగ్రహం

**నిధుల కొరత కారణంగా కొన్ని హామీలు నిలిపేయాలన్న ఎమ్మెల్యే గవియప్ప**
**షోకాజ్ నోటీసులు జారీ చేయనున్న కాంగ్రెస్ పార్టీ**
**ఏ హామీని ఆపేది లేదని డీకే శివకుమార్ స్పష్టీకరణ**



నిధుల కొరత కారణంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన కొన్ని హామీలను నిలిపేయాలని బహిరంగ సమావేశంలోనే ఓ కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే... ముఖ్యమంత్రిని కోరారు. నిధుల కొరత... హామీలను నిలిపేయాలంటూ సొంత పార్టీ ఎమ్మెల్యే బహిరంగంగా కోరడాన్ని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా పరిగణించారు. ఆ ఎమ్మెల్యేకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. గ్యారెంటీలని నిలిపేయబోమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన విజయనగర ఎమ్మెల్యే హెచ్ఆర్ గవియప్ప కొన్ని హామీలను నిలిపేయాలని సీఎంను కోరారు. ఎన్నికల హామీల కారణంగా ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం ఆర్థిక భారంగా మారిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయడం చాలా కష్టంగా మారిందన్నారు. అవసరం లేని రెండు మూడు హామీలను రద్దు చేయాలని సీఎంను కోరుతున్నానని బహిరంగంగానే విజ్ఞప్తి చేశారు. హామీలను రద్దు చేస్తే అప్పుడు ప్రజలకు కనీసం ఇళ్లనైనా ఇవ్వగలమన్నారు. అయితే ఈ నిర్ణయాన్ని సీఎంకే వదిలేస్తున్నామన్నారు. హామీలను అమలు చేయడం కోసం ఎక్కడెక్కడి నుంచో రూ.40 వేల కోట్లు తీసుకొచ్చామన్నారు. ఏ హామీ సాధ్యమైతే దానిని నెరవేరుస్తున్నామన్నారు. అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సీఎం పనులు చేస్తున్నట్లు చెప్పారు. కాబట్టి మనమంతా సీఎంకు అండగా ఉండాలన్నారు. అయితే, పార్టీకి చెందిన ఎమ్మెల్యే గవియప్ప వాదనతో ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ విభేదించారు. తమ ప్రభుత్వం ఏ హామీ విషయంలోనూ వెనక్కిపోదని స్పష్టం చేశారు. హామీలు రద్దు చేయాలన్న పార్టీ ఎమ్మెల్యేకు షోకాజ్ నోటీసు జారీ చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం మాత్రం హామీలకు కట్టుబడి ఉందన్నారు.

## మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం



**లన్యూఢిల్లీ:** భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా ఇవాళ ఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 75 ఏళ్ల సంస్మరణ పోస్టేజ్ స్టాంప్‌ను, ఓ నాణాన్ని రిలీజ్ చేశారు. ఉభయసభలను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆమె ప్రసంగించారు. గత కొన్నేళ్ల నుంచి సమాజంలో అన్ని రంగాల కోసం, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమం గురించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆమె చెప్పారు. పేదలకు ఇండ్లు లభిస్తున్నాయని, దేశంలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పన జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.

మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం అని పేర్కొన్నారు. మన రాజ్యాంగం ద్వారా .. సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లాంటి లక్ష్యాలను అందుకున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది వెల్లడించారు. గత కొన్నాళ్లుగా అనేక కీలకమైన మార్పులు జరిగాయని, జీఎస్టీతో పాటు భారతీయ న్యాయ సంహిత అమలు జరిగినట్లు చెప్పారు. వెనుకబడిన తరగతుల ప్రజల కోసం కూడా ప్రభుత్వం అసాధారణ రీతిలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆరోగ్యం, ఇండ్లు, ఆహారానికి చెందిన భద్రత పేద ప్రజలకు దక్కినట్లు ఆమె వెల్లడించారు. మైథిలీ, సంస్కృత భాషల్లో కూడా రాజ్యాంగాన్ని ఆమె ఆవిష్కరించారు.

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.


## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందిని రిక్రూట్ చేశాం




పదేళ్లలో రైల్వే శాఖ 5లక్షల ఉద్యోగులను రిక్రూట్ చేసుకుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.. గత దశాబ్ద కాలం (2014 -2024) లో రైల్వే శాఖ ఐదు లక్షల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసిందని, ఇది అంతకుముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం తెలిపారు. నాగ్‌పూర్‌లోని అజనీ రైల్వే గ్రౌండ్‌లో జరిగిన ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ సదస్సులో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయని, రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. 2004 %-% 2014 మధ్య రైల్వే రిక్రూట్‌మెంట్ సంఖ్య 4.4 లక్షలు అని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టడాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. ఇది అంతకుముందెన్నడూ జరగలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బిఎల్ భైరవ, సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ధరమ్‌వీర్ మీనా, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ నీను తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటులో అడుగుపెట్టే ముందు రాజ్యాంగానికి తలవంచాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంజ్ఞను కూడా వైష్ణవ్ అభినందించారు. రాజ్యాంగం పట్ల గౌరవం ప్రతీకాత్మకతకు మించినది.. అది ఆయన చర్యలో ప్రతిబింభిస్తుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కృషిని స్మరించుకునే సావనీర్‌ను వైష్ణవ్ ఆవిష్కరించారు. ముందుగా దీక్షాభూమిలోని సెంట్రల్ మెమోరియల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రెండు రోజుల సదస్సు ఇవ్వాల్టితో ముగియనుంది.

## ఆయన ఇలా చేస్తాడనుకోలేదు..

**చిన్మయి కృష్ణదాస్ అరెస్ట్‌పై పండిట్ రవిశంకర్**



బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయి కృష్ణదాస్ ప్రభు ను ఢాకా పోలీసులు అరెస్ట్ చేయడంపై ప్రముఖ ఆధ్యాత్మిక గురువు పండిట్ రవిశంకర్ స్పందించారు. పొరుగు దేశమైన బంగ్లాదేశ్ ప్రధాని మహ్మద్ యూనస్ ఇలా చేస్తాడని తాను అస్సలు ఊహించలేదని ఆయన అన్నారు. 'చిన్మయి కృష్ణదాస్ ఒక ఆధ్యాత్మిక గురువు. ఆయన దగ్గర ఆయుధాలు లేవు. ఆయన దగ్గర తుపాకులు లేవు. ఆయన తన ప్రజల బాగోగులు చూసుకుంటున్నారు. ఆయన ప్రజల హక్కులకు మద్దతుగా నిలిచారు. మైనారిటీలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అలాంటి వ్యక్తిని బంగ్లాదేశ్ ప్రధాని అరెస్ట్ చేయించి ఉండకూడదు' అని పండిట్ రవిశంకర్ వ్యాఖ్యానించారు. మత గురువులను అరెస్ట్ చేయించడం ప్రభుత్వాలకుగానీ, ప్రజలకు గానీ, దేశానికి గానీ మంచిది కాదని, పైగా బంగ్లాదేశ్‌కు చెడ్డపేరు తెచ్చి పెడుతుందని పండిట్ రవిశంకర్ అభిప్రాయపడ్డారు. శాంతి కోసం కృషిచేసి నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్న బంగ్లాదేశ్ ప్రధాని మహ్మద్ యూనస్ ఇలా ఒక మత గురువును అరెస్ట్ చేయిస్తారని అస్సలు అనుకోలేదన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేవారిని వదిలేసి, హక్కుల కోసం పోరాడే వారిపై చర్యలకు దిగడం కరెక్టు కాదని రవిశంకర్ అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్‌కు ఉదారవాద దేశంగా మంచి పేరుందని, ఆ దేశం ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్నదని, అలాంటి దేశాన్ని ప్రధాని యూనస్ వెనక్కి తీసుకుపోదలుచుకున్నారా..? అని ఆయన ప్రశ్నించారు. చిన్మయి కృష్ణ దాస్‌ను విడిచి పెట్టాలని భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

## మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివి, ఓడితే ట్యాంపరింగా?



**న్యూఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల స్థానే తిరిగి పాత పద్ధతిలో బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌ను తీసుకురావాలంటూ ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారంనాడు కొట్టివేసింది. "మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివి, ఈవీఎంలు ట్యాంపర్ కాలేదని అంటారు. ఓడిపోతే మాత్రం ఈవీఎంల ట్యాపరింగ్ జరిగిందని అంటారు" అని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీబీ వరలేతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌ను నిలదీసింది. బ్యాలెట్ పేపర్ల విధానాన్ని తిరిగి తీసుకురావాలని, ఓటర్లకు డబ్బులు, మద్యం పంచినట్టు తేలిన అభ్యర్థులపై అనర్హత వేటు వేయాలని, ఎన్నికల అవకతవకలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన విధానం రూపొందించాలని కేఏ పాల్ కోర్టుకు తాన వాదన వినిపించారు. పలు విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని అనుసరస్తున్నరని అన్నారు. ఎన్నికల సమయంలో దేశంలో వేల కోట్ల అవినీతి కూడా జరుగుతోందన్నారు. దీనిపై ధర్మాసనం తిరిగి కేఏ పాల్‌ను నిలదీసింది. మిగతా ప్రపంచంలో బ్యాలెట్ ఓటింగ్ జరుగుతున్నంత మాత్రాన మీరెందుకు భిన్నంగా ఉండాలని కోరుకోవడం లేదు? బ్యాలెట్ విధానాన్ని అనుసరించినంత మాత్రాన అవినీతి ఆగిపోతుందని అనుకుంటున్నారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతం లెవనెత్తుతున్న సమస్యలకు బ్యాలెట్ పేపర్ల ఓటింగ్ సమర్థవంతమైన, ఆచరణకు యోగ్యమైన పరిష్కారం కాదని ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.

# భూసేకరణ త్వరగా చేస్తే పనులు చేపడతాం

-మొదటిపేజీ తరువాయి

ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు.

మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు.



ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

అందుభాగంగా తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

**తెలుగువాడిగా రెండు రాష్ట్రాలను సమానంగా చూస్తా**

సీఎం రేవంత్ రెడ్డితో పలు విమానాశ్రయ నిర్మాణాలు, స్థలాలపై చర్చించామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా వరంగల్ విమానాశ్రయం త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. ఒక తెలుగువాడిగా తనకు అవకాశం ఉన్నందున... ఏపీతో పాటు తెలంగాణను సరిసమానంగా చూస్తానని, ఎక్కడ విమానాశ్రయాలు అవసరమో చూస్తామన్నారు. రెండు రాష్ట్రాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ ఖాయం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. చీకటిని చూస్తేనే ప్రజలకు వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన చూశారు... ఇప్పుడు రేవంత్ రెడ్డి చీకటి పాలన చూస్తున్నారన్నారు. 14 ఏళ్ల పాటు కొట్లాడి... పదవులు త్యాగం చేసి, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్నామన్నారు. రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకోకుండా అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో ఇప్పుడు ఎవరిని అడిగినా కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని చెబుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతున్నా ఆరు గ్యారెంటీలలో ఒక్కదానినీ అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్నారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.

**నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం..**

నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరెళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్లు బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే



రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.

**ఈ ప్రభుత్వం పోయే ఉపాయం లేదా అంటున్నరు..**

హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ లేనప్పుడే మనకు తెలుస్తుందన్నారు. అదే విధంగా ఇప్పుడు గ్రామ గ్రామాన కేసీఆర్ గురించే మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో నాచారంలోని చెప్పుల దుకాణం, హుజుర్‌నగర్‌లో నాయీ బ్రహ్మణుడి షాప్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తుంటే వాళ్లు కేసీఆర్ ఎక్కడ ఉన్నావంటూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఎప్పుడు ఎలక్షన్ వస్తుందా? కాంగ్రెస్‌ను ఎప్పుడు పాతర పెడదామా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

**ఏం నేర్చుకున్నామనేదే ముఖ్యం..**

2001 నుంచి ఇక్కడ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండానే ఎగిరిందని.. మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రజల్లో కేసీఆర్ పట్ల ఎనలేని వాత్సల్యం, ప్రేమ ఉందన్నారు. దాన్ని ఎలా అనుకూలంగా మలుచుకోవాలన్నదే మనం చేయాల్సిన పనన్నారు. మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చని.. వాటి నుంచి ఏం నేర్చుకున్నామన్నదే ముఖ్యన్నారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో%ా%తెలంగాణ తెచ్చుడో' అని కేసీఆర్ ఏ విధంగా తెలంగాణ తెచ్చారో గుర్తు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన దానికన్నా కేసీఆర్‌కు వచ్చే పెద్ద పేరు ఇంకేమీ లేదన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ రైతులు, నేతన్నలు, వృద్ధులు, తెలంగాణ ప్రజానీకానికి మేలు జరగాలంటే కేసీఆర్ కావాలన్నారు. విడిపోతే.. చెడిపోతాం అంటూ మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక నినాదం బాగా పాపులర్ అయ్యిందని.. మనం కూడా ఎన్నికలు వస్తే విడిపోకుండా జాగ్రత్త పడాలని.. లేకపోతే అన్యాయం జరుగుతుందన్నారు.

**కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి..**

తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని.. కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని.. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ మనుషులేనన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ అని.. నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2వ తేదీ ఎంత ముఖ్యమో.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యంగా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఏ రోజైతే తెలంగాణ ప్రకటన వచ్చిందో అదే డిసెంబర్ 9వ తేదీని విజయ దివస్‌గా జరుపుకుందామన్నారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌పై ఆగ్రహం**

ఇక్కడి కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీ నాయకులను పార్టీ మారాలని అడుగుతున్నాడట... ఇలాంటి సన్నాసిని కలెక్టర్‌గా తీసుకొచ్చారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కార్యకర్తలు ఎవ్వరూ భయపడవద్దని ధైర్యం చెప్పారు. రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు ఎవరూ మనల్ని ఏమీ చేయలేరని... అతి చేస్తున్న కలెక్టర్లు, అధికారులు రాసిపెట్టుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో చెల్లిస్తామన్నారు.

# ప్రజాపాలన అంటే ఇదేనా..
# వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి శైలజ మృతి చెందిన 24 గంటల్లోనే.. నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మరో ఫుడ్ పాయిజన్ ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బంగారు భవిష్యత్తుకై పుస్తకాల బ్యాగులు పట్టుకుని పాఠశాలకు వెళ్లిన పిల్లలు.. పురుగులు పట్టిన అన్నం తిని , బాధ భరించలేక కడుపు పట్టుకుని రోదిస్తుండటం చూసి ఓ తల్లిగా నా మనసు కలచి వేసిందని పేర్కొన్నారు. ఇదే పాఠశాలలో కలుషితమైన ఆహారం తిని 30 మంది ఆసుపత్రిలో చేరిన వారం లోపే.. మరోసారి ఫుడ్ పాయిజన్ ఘటన జరగడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రతి పదిరోజులకు ఒక పసి ప్రాణం పోతున్నా కూడా సర్కారులో చలనం లేదని మండిపడ్డారు. ఇదేనా ప్రజా పాలన అంటే అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరిగింది. మంగళవారం నాడు మధ్యాహ్న భోజనం తిని 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటల తర్వాత పలువురు విద్యార్థులు తీవ్రమైన కడుపు నొప్పితో విలవిలలాడిపోయారు. వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. ఇది గమనించిన



పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు. మాగనూరు పీహెచ్‌సీలో విద్యార్థులకు చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉన్న పలువురిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మాగనూరులో ఫుడ్ పాయిజన్ జరగడం ఈ వారంలో ఇది మూడోసారి. దీనిపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆ మాటకు కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు.

**ప్రతిష్ఠాత్మకంగా కులగణన..**

తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్?వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.

## జర్నలిస్ట్ ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరం.




**హైదరాబాద్ :** అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందే అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణం. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారు. నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయి. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరం. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలు. నేటి సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్వాక, నిర్లక్ష్య ఫలితమే. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికొస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టుల చేసిన తప్పేమిటి? ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష? పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా? నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అద్దె కట్టలేక, పిల్లలు ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమైనాయి. ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో క్రుషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అట్లాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అట్లాకాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం.

## దేశంలోనే మొదటి సారిగా ఇలా చేస్తున్నాం..

-మొదటిపేజీ తరువాయి

అదరకుండా బేధరకుండా...రాజ్యాంగాన్ని కాపాడాడానికి ముందుకొచ్చాడని వ్యాఖ్యానించారు. దేశంలోనే మొదటి సారిగా తెలంగాణలోనే కులగణన చేస్తున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో మేధావుల సూచనలు, సలహాల ద్వారా కులగణన చేస్తున్నామని..బీజేపీ తిరోగమనం చేపట్టక తప్పదని కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. పాఠ్య పుస్తకాలలో ప్రియంబుల్ ఉండే విదంగా చూడాలని సీఎంని కోరుతున్నట్లు తెలిపారు. 8వ తరగతి నుండి విద్యార్థులకు రాజ్యాంగం తెలిసే విదంగా పుస్తకాలలో ప్రియంబుల్‌ను పొందుపర్చాలన్నారు.

## రూ. 24 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



**యాదాద్రి, నవంబర్ 26:** తెలంగాణలో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేసినట్లు భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర వెల్లడించారు. మంగళవారం భువనగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో, రాచకొండ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌తో 120 కిలోల నిషేధిత ఎఫెడ్రిన్ మెఫెడ్రోన్ సింథటిక్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ రూ. 24 కోట్లు ఉంటుందని చెప్పారు.

ఈ కేసును సంబంధించి నేతి కృష్ణారెడ్డి, ఫైజాన్ అహ్మద్ (ముంబై)తోపాటు డ్రైవర్ చెపురి సునీల్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే రెండు హ్యుందాయ్, వర్ణ కార్లతోపాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అయితే వాసుదేవచారి, భాను ప్రసాద్, సల్మాన్ షేక్ డోల (ముంబై), సత్యనారాయణ (కెమిస్ట్) తదితరులు పరారీలో ఉన్నారన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన గాలింపు చేపట్టినట్లు చెప్పారు. సోమవారం గూడూరు టోల్ ప్లాజా వద్ద నిషేధిత ఎఫిడ్రిన్ మత్తు పదార్థాలను పోలీసులు తనిఖీల్లో భాగంగా భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. వీటిని తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ క్రమంలో శ్రీయాదాద్రి ఫార్మాస్యూటికల్ కంపెనీలో ఈ డ్రగ్స్ తయారు చేసినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి శ్రీయాదాద్రి ఫార్మాస్యూటికల్ కంపెనీలో భారీ పోలీసు బలగాల మధ్య సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 120 కేజీల మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం రామోజీ పేట్ శివారులో యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ పరిశ్రమను మూసి వేశారు. అయితే దానిని కేంద్రంగా చేసుకుని.. డ్రగ్స్ పెద్ద ఎత్తున తయారు చేస్తున్నట్లు పోలీసుల సోదాల్లో గుర్తించారు.

సంపాదకీయం

# జమిలీకి వరుస క్లియరెన్స్‌లు

వన్ నేషన్ – వన్ ఎలక్షన్ విధానం కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ కూటమికి మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు బాగా కలసి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహారాష్ట్రలో ఫలితాలు వేరేగా వచ్చి ఉంటే ఎన్డీఏ కూటమి కొంత బలహీనంగా కనిపించేది. ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఒకటికి పది సార్లు ఆలోచించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఉండదు. ధైర్యంగా ముందడుగు వేయడానికి అవసరమైన నైతిక బలం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల విజయం ఇచ్చిందని అనుకోవచ్చు. వన్ నేషన్ – వన్ ఎలక్షన్ కోసం కేంద్రం ఇప్పటికే దాదాపుగా అన్ని లాంఛనాలు పూర్తి చేసింది. బిల్లును పార్లమెంట్ లో పెట్టి ఆమోదించడమే మిగిలింది. అయితే ఇందు కోసం కనీసం ఎనిమిది రాజ్యాంగసవరణలు చేయాలని నిపుణులు సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది. రాజ్యాంగసవరణ జరగాలంటే రెండు సభల్లోనూ మూడింట రెండు వంతుల మెజార్టీ అవసరం. విడివిడిగా సభలు నిర్వహిస్తే మూడింట రెండు వంతుల మెజార్టీ కష్టం అందుకే ఉభయసభల సంయుక్త సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. అంటే త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లోనే జమిలీ ఎన్నికలకు అవసరమైన రాజ్యాంగసవరణలు పూర్తిచేసే అవకాశం ఉంది. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి పూర్తి మెజార్టీ రాకపోవడం మిత్రపక్షాల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడుపుతూండటంతో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై బీజేపీ వెనక్కి తగ్గుతుందని అనుకున్నారు. కానీ ఈ విషయంలో వారి ప్లాన్లు వారిక ?ఉన్నాయని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల కారణంగా మరిన్ని ప్రాంతీయ పార్టీలు బీజేపీకి అనుకూలంగా మారే అవకాశం ఉంది. జమిలీ ఎన్నికలకు మెజార్టీ పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. అయితే కాంగ్రెస్ వ్యతిరేకంగా ఉంది. ముందే ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటే మరిన్ని పార్టీలు అంగీకారం తెలిపే అవకాశం ఉంది. హర్యానాలో ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని సర్వేలు చెప్పాయి. అయినా కాంగ్రెస్ విజయం సాధించలేదు. మహారాష్ట్రలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కూటమికి పెద్దగా సీట్లు రాలేదు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఆ కూటమి స్వీప్ చేసింది. అంటే కాంగ్రె?స కూటమి ప్రభుత్వాలపై ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మల్చుకోవడంలో విఫలమవుతోంది. బీజేపీకి అదే ప్లస్ పాయింట్ గా మారుతోంది. పార్లమెంట్ లోనూ కాంగ్రెస్ నాయకత్వంలో పని చేసేందుకు మిత్రపార్టీలు కూడా వెనుకడుగు వేసే అవకాశం ఉంది. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తన తుది నివేదికను కేంద్రానికి అప్పగించినప్పట్నించి ఎప్పుడు జమిలి ఎన్నికలుంటాయా అనే చర్చ నడుస్తోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కచ్చితంగా జమిలి ఎన్నికలు నిర్వహించే దిశగానే అడుగులు వేస్తోంది. జమిలి ఎన్నికల్లో భాగంగా అన్ని ఎన్నికలు ఒకేసారి నిర్వహించేందుకు సిద్ధమౌతోంది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ జమిలీ ఎన్నికలో అధ్యయనం చేసి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించింది. జమిలి ఎన్నికలు జరగాలంటే రాజ్యాంగంలో మొత్తం 5 ఆర్టికల్స్ సవరించాలని తెలిపింది. ఇందులో భాగంగా ఆర్టికల్ 83, 85, 172, 174, 356 సవరించాల్సి ఉంది. ఈ బిల్లులు పార్లమెంట్ ఉభయసభల్లో మూడోవంతు అంటే 67 శాతం మద్దతు ఇవ్వాలి. దాంతోపాటు కనీసం 14 రాష్ట్రాలు ఓకే అనాలి. అప్పుడే ఈ బిల్లు ఆమోదం పొంది జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుంటుంది. ఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టవచ్చు. పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం లభిస్తే 2027 యూపీ ఎన్నికలతో పాటు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించవచ్చు. ఆ తరువాత కొద్దిరోజుల వ్యవధిలో మున్సిపల్, కార్పొరేషన్, గ్రామ పంచాయితీ ఎన్నికలు జరపవచ్చు. ఇప్పటికే జమిలి ఎన్నికలపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సహా పలువురు స్పందించారు. త్వరలోనే జమిలి ఎన్నికలుంటాయని సంకేతాలిచ్చారు. అయితే ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, హర్యానా, జమ్ము కశ్మీర్ సహా ఇతర రాష్ట్రాలు 2–3 ఏళ్లు ముందుగానే అసెంబ్లీ రద్దు చేసుకుని ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అటు కాంగ్రెస్ సైతం జమిలి ఎన్నికలకు అంగీకరించడంతో ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చని తెలుస్తోంది. రాజ్యాంగంలో అనేక సవరణలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రాల నుంచి సమ్మతి తీసుకోవాలి. రాష్ట్ర అసెంబ్లీలను రద్దు చేయాలి' అని అన్నారాయన."ఈ అంశం ఇంతకుముందూ లేవనెత్తారు. రాజ్యాంగ సవరణ ద్వా?రానే ఇది సాధ్యమవుతుంది" అని మాజీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఓపీ రావత్ తెలిపారు. మరోవైపు 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' సాధ్యమేనని, అన్ని అసెంబ్లీలను రద్దు చేయాల్సిన అవసరం లేదని సీనియర్ జర్నలిస్ట్ ప్రదీప్ సింగ్ అంటున్నారు. రాజ్యాంగాన్ని సవరించాలంటే ఉభయ సభలలో మూడింట రెండొంతుల మెజారిటీ ఉండాలి. ప్రభుత్వానికి లోక్‌సభలో మెజారిటీ ఉంది. రాజ్యసభలో మెజారిటీకి ప్రయత్నించవచ్చు" అని అన్నారు ప్రదీప్ సింగ్. 14 రాష్ట్రాల ఆమోదం అవసరం. అదేం పెద్ద కష్టం కాదు. బీజేపీ దాని మిత్రపక్షాలకు 12 రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఉన్నాయి. ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లాంటి రెండు–మూడు రాష్ట్రాలు కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నాయి" అని ప్రదీప్ సింగ్ గుర్తుచేస్తున్నారు. లోక్‌సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతాయి కాబట్టి జమిలీ ఎన్నికలు సాధ్యమే. అయితే, రాజ్యసభకు ఇది సమస్య కావచ్చని ప్రదీప్ సింగ్ అభిప్రాయపడ్డారు. మరోవైపు కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోతే రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందడం కూడా కష్టమే" అని ఆయన అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు పరిగణనలోకి తీసుకున్నా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు చేస్తాయా అనే సందేహం కూడా ఉంది. ఇంతకుముందు ఈ విషయంలో రెండు ప్రతిపాదనలు వచ్చాయి. రెండు దశల్లో ఎన్నికలు జరపడం మొదటిది. దీనిలో భాగంగా లోక్‌సభ ఎన్నికలకు కొన్నినెలల ముందు, తరువాత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం. రెండోది బీజేపీ దాని మిత్రపక్షాల రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలను వాటంతటవే రద్దు చేయడం. అనంతరం మిగిలిన రాష్ట్రాల ప్రభుత్వాలను కేంద్రం రద్దు చేయడం. కానీ ఇందులో న్యాయపరమైన చిక్కులున్నాయి" అని చెబుతున్నారు ప్రదీప్ సింగ్. జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం కుదిరితే దానికి వనరులు ఏర్పాటుచేయడం సవాలుతో కూడుకున్నది. అన్నిచోట్లా ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించాలంటే మరిన్ని ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలు అవసరం. దేశంలోని పలు ప్రాంతాలు చాలా సున్నితంగా ఉంటాయి, ఇక్కడ అదనపు భద్రతా ఏర్పాట్లు అవసరం. ప్రభుత్వం ముందుకు వెళ్లే ముందు ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకాలి."ఎన్నికల నిధులే పార్టీలకు అతిపెద్ద భారం. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పార్టీలు లాభపడతాయి, ఎందుకంటే అవి అసెంబ్లీకి, లోక్‌సభకు వేర్వేరుగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉండదు" అని ఆయన తెలిపారు. అయితే, ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల అంతిమంగా బీజేపీ, కాంగ్రెస్ వంటి పెద్ద జాతీయ పార్టీలకే ఎక్కువ లాభం చేకూరుతుందని మరికొంతమంది వాదిస్తున్నారు. చిన్న పార్టీలకు అనేక రాష్ట్రాల్లో ఒకేసారి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం కష్టం కావచ్చంటున్నారు

# సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులకు చిల్లు



ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టబోతున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ అంశంపై ముస్లిం సంఘాలు, వివిధ పార్టీలు, ప్రజాస్వామిక సంస్థలూ తీవ్రంగా అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నప్పటికీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మొండిగా ముందుకు పోతున్నది. ఇటీవలి కాలంలో బాగా ప్రచారంలో ఉన్న పదం 'వక్ఫ్'. దీని అర్థం%–% నిలకడ, ఆపుదల, ధర్మసొత్తు, ధర్మార్థము అని. షరియత్ పరిభాషలో ఎవరైనా ఒక వ్యక్తి తనకు చెందిన ఆస్తిపై లేక వస్తువుపై తన హక్కును, యాజమాన్యాన్ని పూర్తిగా వదులుకొని దైవానికి దఖలుపరచడాన్ని 'వక్ఫ్' అంటారు. అంటే భూమి, వస్తువు లేక మరి దేన్నయినా వక్ఫ్ చేసిన తరువాత ఇక దానిపై దఖలు పరిచిన వ్యక్తికి గాని, వారసులకు గాని, మరెవరికైనా గాని ఏవిధమైన హక్కూ ఉండదు. అది పూర్తిగా దైవానికే చెందిన ఆస్తి. వక్ఫ్ ప్రధాన ఉద్దేశ్యం దైవాన్ని సంతోషపరచడం, సాటి మానవులపై ప్రేమను, సోదరభావాన్ని వ్యక్తపరచడం. %ప్రవక్త కాలంలో ప్రారంభమైన వక్ఫ్ భావన ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ కొనసాగుతున్నది. భారతదేశాన్ని రమారమి వెయ్యేళ్ళపాటు పాలించిన ముస్లిం రాజులు అసంఖ్యాక మసీదులకు, ఖబ్రస్తాన్‌లకు, దర్గాలకు, విద్యాలయాలకు విలువైన భూములు, ఆస్తులు వక్ఫ్ చేశారు. ఆయా వ్యవస్థలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సజావుగా నిరాటంకంగా కొనసాగడానికి ఈ ఆస్తులు దోహదపడాలని వాటిని అల్లాహ్ పేర అంకితం చేశారు. కనుక వక్ఫ్ ఆస్తులపై ఎవరికీ ఎటువంటి హక్కూ, అధికారము ఉండదు. వాటినికి కేవలం అర్హత కలిగిన పేదసాదల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలి. కాని ఈ స్ఫూర్తికి భిన్నంగా ఆంగ్లేయులకాలంలో వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగం మొదలైంది. అప్పుడు ముస్లింలు దీన్ని అడ్డుకోవడంతో వక్ఫ్ యాక్ట్ 1923 ఉనికిలోకి వచ్చింది. 1945లో పూర్తిస్థాయిలో వక్ఫ్ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. అనేక సందర్భాల్లో సవరణలు కూడా చేశారు. ఈ యాక్ట్ ప్రధాన ఉద్దేశ్యం వక్ఫ్ ఆస్తుల్ని సంరక్షించడం, వాటి దుర్వినియోగాన్ని నివారించడం. కాని దురదృష్టవశాత్తూ ఈ యాక్ట్ ఉద్దేశ్యం నెరవేరలేదు. అప్పుడు మళ్ళీ 1985లో మరో కొత్త వక్ఫ్ చట్టం తీసుకువచ్చినా ముస్లింల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదు. తరువాత 1995లో, 2010లో, 2013లో ఈ చట్టానికి సవరణలు చేశారు. అయినా నిరాశే మిగిలింది. ఇప్పుడు తాజాగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులపై కన్నేసి చట్టంలో సవరణలు ప్రతిపాదిస్తూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టనుంది. ఎలాగైనా వక్ఫ్ ఆస్తుల్ని ముస్లింల దగ్గరి నుంచి లాగేసుకుని, ఇప్పటికే తమ అస్మదీయుల కబ్జాల్లో ఉన్న వేలకోట్ల ఆస్తుల్ని క్రమబద్ధీకరించుకోవాలన్నది మో%–%షా అండ్ కో దుష్టపన్నాగం. అందుకే ఈ కొత్త బిల్లులో సుమారు నలభై సవరణలు ప్రతిపాదిస్తూ ముస్లింల సంక్షేమం కోసమే ఈ బిల్లు తెస్తున్నామని ఎప్పటిలాగే కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. బిల్లును గనక నిశితంగా పరిశీలిస్తే మోదీ ప్రభుత్వ దురుద్దేశం స్పష్టంగా అర్థమవుతుంది. సరాసరి ముస్లింల ధర్మంలో, వారి వ్యక్తిగత విషయాల్లో వేలుపెట్టడం, ధర్మపరంగా వారికున్నటువంటి ప్రత్యేకతను దెబ్బతీయడం ఈ సవరణల లక్ష్యంగా కనబడుతోంది. బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ బిల్లు ప్రకారం ముస్లిమేతరులు కూడా వక్ఫ్ బోర్డు మెంబర్లుగా, సీఈఓలుగా ఉండవచ్చునట. ప్రతిపాదిత చట్టం ప్రకారం ముస్లిమేతరులు తమ ఆస్తుల్ని వక్ఫ్ చేయడానికి అర్హులు కానప్పుడు వారు బోర్డు ఎక్జిక్యూటివ్‌లుగా, సీఈవోలుగా ఎలా అర్హులు అవుతారన్నదానికి సమాధానం లేదు. అంటే చట్ట సవరణ ద్వారా సంఘీయులను బోర్డులోకి పంపి వక్ఫ్ ఆస్తుల్ని క్రమక్రమంగా కాజేయడం అసలు ఉద్దేశ్యం. ఈ సవరణల్లో ఉన్న మరో దుర్మార్గం ఏమిటంటే%–% ఏ ఉద్దేశ్యం కోసం ముస్లింలు తమ ఆస్తుల్ని వక్ఫ్ చేశారో, అది కాకుండా ప్రభుత్వం తన ఇష్టం వచ్చిన పద్దుల్లో వెచ్చిస్తుందట. ఇది వక్ఫ్ మూల సూత్రానికే వ్యతిరేకం. మరో గమ్మత్తయిన విషయం ఏమిటంటే, ఎవరైతే ఇస్లాం ధర్మాన్ని ఐదేళ్ళుగా ఆచరిస్తున్నారో వారే వక్ఫ్ చేయడానికి అర్హులట. ఇస్లాం ధర్మాన్ని స్వీకరించి ఐదేళ్ళు పూర్తికానివారు తమ ఆస్తుల్ని దానం చేస్తామంటే ఈ కొత్త చట్టం ఒప్పుకోదు. ఇది కూడా వక్ఫ్ సూత్రానికి, స్ఫూర్తికి వ్యతిరేకమే. ఎందుకంటే ఇస్లాం ప్రకారం ముస్లిమేతరులు కూడా వక్ఫ్ చేయడానికి అర్హులే. కాని ఇదేమి చట్టమో ముస్లిం అయి ఉండి కూడా వక్ఫ్ చేస్తానంటే ఈ చట్టం ఒప్పుకోవడంలేదు. నిజానికిది ఒక ముస్లింను తన ధర్మపరమైన ఆరాధన చేయవద్దని అడ్డుకోవడమే. భారత రాజ్యాంగంలోని 25వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తీ స్వేచ్ఛగా నచ్చిన మతాన్ని స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కును కలిగి ఉన్నాడు. ఆర్టికల్ 26 ప్రకారం ప్రతి ఒక్కరూ తమ మతం శాఖలను, ధార్మిక కార్యకలాపాల కోసం సంస్థలను స్థాపించుకొని, వాటిని నిర్వహించుకొనే హక్కునూ కలిగి ఉన్నారు. రాజ్యాంగ ప్రసాదితమైన ఈ హక్కును కాలరాసే అధికారం ఎవ్వరికీ లేదు. అలాగే ఈ సవరణ బిల్లులో మరో దుర్మార్గం%–% వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఏదైనా వివాదం తలెత్తితే నిర్ణయాధికారం జిల్లా కలెక్టర్లకు దఖలుపరచడం. ప్రస్తుతమైతే వివాద పరిష్కారానికి హైకోర్టు న్యాయమూర్తి నియమించిన వక్ఫ్ ట్రిబ్యునల్ ఉంది. దీన్ని కాదని కలెక్టర్లకు నిర్ణయాధికారం కట్టబెడితే వాళ్ళు పాలకులకే వత్తాసు పలికే అవకాశాలు ఎక్కువ. మసీదు, మదర్సా, దర్గా, ఈద్గా తదితరాల విషయంలో ఏ చిన్న సమస్య తలెత్తినా దాన్ని ప్రభుత్వ ఆస్తిగా కలెక్టర్లతో రాయించేసుకోవడం ప్రభుత్వాధినేతలకు పెద్ద లెక్క కాదు. ఈ విధంగా కూడా కేంద్ర సర్కారు ముస్లింల ఆస్తుల్ని కొల్లగొట్టాలని చూస్తోంది. మరో కుట్ర ఏమిటంటే, కొత్త బిల్లు ప్రకారం వక్ఫ్ భూమిని ఆక్రమించుకుని పన్నెండేళ్లుగా అనుభవిస్తున్న వ్యక్తులు ఈ సవరణల పుణ్యమా అని ఆ భూమికి యజమానులుగా మారిపోతారు. కాబట్టి వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదించడమంటే, నిస్సందేహంగా ముస్లింల విలువైన ఆస్తుల్ని తేరగా కొల్లగొట్టడమే. దాతృత్వం అనే భావనను నిర్వీర్యం చేసి ఆక్రమణదారులను, కబ్జాకోరులను ఆస్తులకు యజమానులుగా మార్చాలనుకుంటున్న ఈ దుర్మార్గపు బిల్లును ప్రతిపక్షాలే గాక, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కూడా వ్యతిరేకించి బిల్లు ఆమోదం పొందకుండా చూడాలి.

# ప్రజాస్వామ్య భారతానికి అండ మన రాజ్యాంగం

"రాజ్యాంగం కేవలం న్యాయవాదుల పత్రం మాత్రమే కాదు, ఇది జీవన వాహనం. దాని ఆత్మ నిత్యం యుగస్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది" అన్న అంబేడ్కర్ మాటలు చెరగని సత్యాలు. మన రాజ్యాంగ నిర్మాతలు వ్యక్తి ఆధారిత వికాసాన్ని ఆశిస్తూ దేశానికి ఆచరణీయ పాలనా నమూనాను రూపొందించారు. గత ఏడున్నర దశాబ్దాలుగా దేశానికి దిక్సూచిగా పనిచేస్తున్న రాజ్యాంగ అమలును పరిశీలిస్తే దీని నిర్మాతల దార్శనికత దేశ ప్రజలకు తెలుస్తుంది. 12 భాగాలు, 395 అధికరణలు, దేశకాలానుగుణంగా కొత్త విషయాల్ని జోడించిన 106 సవరణలతో కూడిన రాజ్యాంగం సుమారు ఏడున్నర దశాబ్దాలుగా భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లేందుకు ప్రధాన భూమికను వహిస్తోంది. స్వాతంత్ర్యోద్యమ ఫలితంగా సాధించిన స్వయం పాలనలోంచి, స్వేచ్ఛావాయువుల్లోంచి ప్రజలే మన రాజ్యాంగాన్ని రాసుకున్నారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన మన రాజ్యాంగం పురాతన భారతీయ సంప్రదాయాల మీద నిర్మితమైనది. నాలుగు వేల సంవత్సరాల చరిత్రలో ఈ దేశ ప్రజల అనుభవాలు రాజ్యాంగంలో నిక్షేపితమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఆధునిక రాజ్యాంగాలు చాలా విఫలమయ్యాయి. కాని భారత రాజ్యాంగం అలా కాకుండా నిలిచి వెలుగుతున్నది. ప్రతి భారతీయ పౌరుడూ కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా స్వేచ్ఛగా తన భావాలను, అభిప్రాయాలను వెల్లడించగలుగుతున్నారంటే అది భారత రాజ్యాంగం సాధించిన గొప్ప విజయమనే చెప్పాలి. అధికరణ 19(1)ఎ భారతీయ పౌరుల్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెర్సస్ రాజ్ నారాయణ్‌కి సంబంధించిన కేసులో ప్రతి భారతీయ పౌరుడూ సమాచారాన్ని స్వీకరించడంతో పాటు వ్యాప్తి చేసే హక్కును కలిగివున్నాడని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. భిన్నత్వంలో ఏకత్వం, లౌకికవాదం, మత సహనం, అందరికీ సమాన అవకాశాలు, అట్టడుగు వర్గాల కోసం ప్రత్యేక చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలు భారత రాజ్యాంగం ప్రసాదించింది. రాజ్యాంగ రచనలో కార్యదక్షత వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని ఆకాంక్షించారు. సమ ప్రజాస్వామ్య పద్ధతుల్ని రాజ్యాంగ పరిషత్తు తీసుకొచ్చింది. వ్యత్యాసం లేని ప్రజాస్వామ్యాన్ని తీర్మానించింది. పరిపూర్ణ ప్రజాస్వామ్యానికి రాజ్యంగ రచయితలు పునాదులు వేశారు.

ప్రజల ఆర్థిక, సాంఘిక జీవితంలో విప్లవాత్మక మార్పులను రక్తపాతం లేకుండా తీసుకొచ్చే ప్రక్రియే ప్రజాస్వామ్యం అని ఈ సందర్భంలోనే డాక్టర్ అంబేడ్కర్ పేర్కొన్నారు. ఇటువంటి రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యాలు రక్తమాంసాల పాత్ర పోషిస్తాయని వివరించారు. కులం ద్వారా వచ్చిన వెనుకబాటుతనంతో ఉత్పత్తి కులాలు అణచివేతకు గురయ్యాయని, వీటిని అధిగమించాలంటే ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థే దివ్యఔషధమనీ ఆయన అన్నారు. ఎటువంటి వాదప్రతివాదాలూ లేకుండానే పరిషత్ దీనిని ఆమోదించింది. ఈ నేపథ్యంలోనే వివిధ వర్గాల ప్రజల మధ్య ఐక్యతను సాధించేందుకు వివిధ సంక్షేమ విధానాలు రూపొందాయి. సహృదయ భావజాలాన్ని పెంపొందించే నిర్ణయాలు కూడా జరిగాయి. రాజ్యాంగ రచనాసంఘం అధ్యక్షునిగా డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రజాస్వామ్య మూలాలు భారతీయుల వారసత్వ సంపద అన్నారు. జె.ఎస్. మిల్, హెరాల్డ్ లాస్కీ, మెకావర్ చెప్పిన పాశ్చాత్య ప్రజాస్వామ్యం భారతదేశానికి సరిపడదని అంబేడ్కర్ పేర్కొన్నారు. భారతదేశ సామాజిక చట్రం అందుకు భిన్నంగా ఉందన్నారు.

వివిధ కులాలుగా, మతాలుగా, వర్గాలుగా, ప్రాంతాలుగా, భాషలుగా, సంస్కృతులుగా విభజన చెందిన ఈ సమాజం, 'ఏకతా' భావనకు చేరుకోవడానికి అవసరమైన మానసిక పరివర్తనను పెంపొందించే రాజకీయవ్యవస్థ అవసరాన్ని రాజ్యాంగ పరిషత్ తెరమీదికి తీసుకొచ్చింది. ప్రజల మనోభావాలకు అనుగుణంగా మార్పులు, చేర్పులకు అవకాశం వుండాలని సభ్యులు కోరుకున్నారు. ఇది సమాజ ఆశయాలను, ఆకాంక్షలను ప్రతిబింబించేదిగా ఉండాలి. రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులు నిర్లక్ష్యానికి గురికాకూడదు. దీనిని విస్మరించి పాలకులు స్వప్రయోజనాల కోసమే పనిచేస్తే, బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కుంటుబడుతుంది. ఇక్కడే ప్రజాస్వామ్యానికి ముప్పువాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయి. అందుకే రచనాసంఘం ప్రజాస్వామ్యమంటే కేవలం ప్రభుత్వ ఏర్పాటు ఒకటే కాదని వివరణ ఇచ్చింది. ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగినప్పుడే ఓటుహక్కు విలువ తెలుస్తుందని రాజ్యాంగ పరిషత్తు భావించింది. రాజకీయపార్టీల లక్ష్యాలు, వారి కార్యాచరణను ప్రజలు అంచనా వేయగలగాలనేది వారి ఉద్దేశం. అప్పుడే పారదర్శకంగా ఓటుహక్కు వినియోగించుకోగలుగుతారన్నారు. రాజ్యం %–% కులం %–% మతవ్యవస్థల ఉనికి, స్వరూపస్వభావాలు మనిషిని ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయో తెలుసుకున్నప్పుడే సంపూర్ణ ప్రజాస్వామ్యం మనగలుగుతుందని రచనా సంఘం పేర్కొంది. అందుకే "ఒకవ్యక్తి %–% ఒకే ఓటు, ఒక ఓటు %–% ఒకే విలువ" అనే సూత్రానికి అవిశ్రాంతంగా కృషి జరిగింది. ఇది ఆచరణలోకి వచ్చే వరకు డాక్టర్ అంబేడ్కర్ చాలా కృషి చేశారు. రచనా సంఘం మూడు రకాల ప్రజాస్వామ్యం గురించి చర్చించింది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ సిద్ధాంత ప్రాతిపదికగా కలిగిన జీవనవిధానం సామాజిక ప్రజాస్వామ్యం. ప్రజల మధ్య ధనిక, పేద వ్యత్యాసాలు తగ్గిపోయి సామాజిక సహజీవనానికి బాటలు వేసేది ఆర్థిక ప్రజాస్వామ్యం. పెట్టుబడిదారీ ఆర్థిక విధానం కొన్ని సందర్భాల్లో ప్రజాస్వామ్య లక్ష్యాలకు అడ్డంకిగా నిలుస్తుందన్నారు. ఈ విధానంలో వ్యక్తి స్వేచ్ఛ, ఇతర హక్కులకు సైతం రక్షణ కొరవడుతుంది. అందుకే శ్రేయోరాజ్యాన్ని ప్రతిపాదించారు. రాజ్యాంగంలో సంక్షేమ రాజ్యస్థాపనకు తగిన ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. రాజ్యాంగం ద్వారా బలహీనవర్గాలు జీవనోపాధి పొందే విధంగా వీటిని రూపొందించారు. సామాజిక వనరుల మీద యాజమాన్య నియంత్రణ ప్రజలకే వుండాలని పరిషత్ ఆకాంక్షించింది. సంపద, ఉత్పత్తికారకాలు ఏ కొద్దిమంది చేతుల్లోనో కేంద్రీకృతం కాకూడదని, బలహీనవర్గాల విద్య, ఉపాధి ఆర్థిక విషయాలను రాజ్యమే పరిరక్షించాలని ఆశించారు. ఆదేశిక సూత్రాల అమలు ద్వారా ఆదర్శ ప్రజాస్వామ్యాన్ని నిర్మించవచ్చని, ఇటువంటి కార్యాచరణ సాధ్యం కావాలంటే ప్రభుత్వమే ఈ బాధ్యత వహించాలనేది రచనా సంఘం తరుపున అంబేడ్కర్ సూచించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పనితీరు బాగుంటేనే అది వర్ధిల్లుతుంది. దీనికి ప్రధానంగా రెండు విషయాలు మూలస్తంభాలుగా నిలవాలి. ఒకటి సమర్థవంతమైన పాత్రపోషించగల ప్రతిపక్షం, రెండు స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోగల పరిస్థితులు. ఇవి ఉన్నప్పుడే అణగారిన ప్రజానీకం విముక్తి సుసాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యం అంతరించిపోతే ప్రజల ఆకాంక్షలు నీరుగారిపోతాయన్నది రచనా సంఘం హెచ్చరిక. రాజకీయ పార్టీల బాధ్యతాయుతమైన పాలనతోనే రాజ్యాంగం మనగలుగుతుంది. ఈ సందర్భంలోనే దేశీయ రాజనీతి సిద్ధాంతకర్తలు నాడు రాజ్యాంగాన్ని కొనియాడారు. సమైక్య జీవన వేదంగా ఈ ముసాయిదా సాక్షాత్కరిస్తుందన్నారు. అంఖండ భారతాన్ని నిర్మించి పటిష్టపరిచిన రాజ్యాంగం ఆమోదం పొందిన రోజుని ఉత్సవంగా జరుపుకుందాం.

# ప్రజా ప్రభుత్వ విజయాలను చాటి చెప్పేందుకే విజయోత్సవాల నిర్వహణ





- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ గ్యారెంటీ పథకాల అమలు
- 120 కోట్లతో మంథని -మంచిర్యాలను కలుపుతూ గోదావరి పై బ్రిడ్జ్ నిర్మాణం
- తరుగు లేకుండా పూర్తి స్థాయి ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు
- నైపుణ్య కేంద్రం ద్వారా యువకులకు శిక్షణ అందించి బహుళ జాతి కంపెనీలో ఉపాధి
- 150 కుటీర పరిశ్రమలతో మహిళలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు
- మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ మంథని** :రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను చాటి చెప్పే దిశగా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామనిరాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ప్రజా పాలన విజయోత్సవ ప్రారంభానికి ముందు ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూలను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ :

గత సంవత్సరం డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు.గడిచిన సంవత్సర కాలంలో మహిళలు రూపాయ ఖర్చు పెట్టకుండా బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు.పేదలకు ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రులో ఉచిత వైద్యం వంటి పథకాలను అమలు చేస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు. గత పది సంవత్సరాలలో ఉద్యోగాలు లేక చాలా కష్టాలు పడ్డ నిరుద్యోగ యువతకు 10 నెలల కాలంలో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినందుకు విజయోత్సవాలు ఘనంగా చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా అడవి సోమనపల్లి ప్రాంతంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు.

**తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు – బోనస్ తో రైతుల కళ్ళల్లో ఆనందం :** రెండు లక్షల వరకు రుణాలు ఉన్న 22 లక్షల రైతులకు 18 వేల కోట్ల రుణ మాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, మన పెద్దపల్లి జిల్లాలో బోనస్ కింద ఇప్పటివరకు 20 కోట్ల పైగా నిధులు రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. గతంలో తరుగు పేరిట రైతులు పడిన బాధను శాశ్వతంగా పరిష్కరిస్తూ మద్దతు ధరపై ఎటువంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 17,000 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 236 కోట్ల నిధులు వారి ఖాతాలలో జమ చేశామని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా గుట్ట లకు, రోడ్లకు కాకుండా అసలైన రైతులకు, కౌలు రైతులకు లబ్ధి చేకూర్చేలా త్వరలో రైతు భరోసా పథకం అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంథని లో స్పష్టమైన మార్పు కనిపించే విధంగా రాబోయే నాలుగు సంవత్సరాలు పని చేస్తానని అన్నారు. వాణిజ్య వ్యాపారాలు విస్తరించే విధంగా మంథని మంచిర్యాల ను కలుపుతూ గోదావరి నది పై బ్రిడ్జి నిర్మాణానికి 120 కోట్లు మంజూరు చేసామని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. మంథని పట్టణానికి బైపాస్ రోడ్డు, 13 వార్డులలో సిమెంట్ రోడ్డులు డ్రైనేజీ మొదట ఒక సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో 40 మంది యువకులకు ఉపాధి కల్పిస్తూ చిన్న సాఫ్ట్వేర్ కంపెనీ ప్రారంభించామని, భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. రామగిరి క్షేత్రాన్ని 5 కోట్లతో అభివృద్ధి చేస్తామని, మంథని పట్టణం సమీపంలో గల గోదావరి నది పుష్కరాలు నిర్వహణకు రెండు కోట్లతో అభివృద్ధి జరుపు తున్నామని అన్నారు.మంథని పట్టణ సమీపంలో 150 మంది మహిళ సంఘాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతూ చిన్న ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, దీనికి అరమైన స్థలాలను ఎంపిక చేయాల్సిందిగా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. బహుళ జాతి కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలు మన యువతకు అందించే దిశగా నైపుణ్య కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని, వీటి ద్వారా యువకులకు మంచి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. నీడ లేని నిరుపేదలకు ఇళ్ల అందించే ఇందిరమ్మ పథకం ప్రారంభమవుతుందని, మొదటి విడతలో భూమి ఉండి, ఇండ్లు లేని వారిని ఎంపిక చేసి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు.భవిష్యత్తులో అనువైన భూమిని ఎంపిక చేసి పేదలకు ఇండ్లు నేర్పిస్తామని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నరేగా ద్వారా నిర్మాణం చేస్తామని అన్నారు. అనంతరం అంతడుపుల నాగరాజు సారధ్యంలోని కళా బృందం ప్రదర్శించిన కార్యక్రమాలు వీక్షకులను ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, వైస్ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ట్రు ఫిట్ జిమ్ వార్షికోత్సవంలో సంధ్యారాణి



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** శారీరక, మానసిక దృఢత్వానికి పురుషులతో పాటు మహిళలకు కూడా జిమ్ అవసరం – ట్రు ఫిట్ జిమ్ వార్షికోత్సవంలో కందుల సంధ్యారాణి ఎన్టీపీసీ ఎఫ్ సీఐ ఎక్స్ రోడ్డు లో గల ట్రూఫిట్ జిమ్ సెంటర్ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమాన్ని నిర్వాహకులు షకీల్, ముజామిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, ఎస్ బి ఎస్సై రామకృష్ణ, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, మాజీ ఎంపీటీసీ దాసరి రాజలింగు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిమ్ సభ్యులకు వెయిట్ లిఫ్టింగ్ పోటీ కార్యక్రమాలు చేపట్టి అబ్బాయిల్లో మొదటి బహుమతులు సప్తాల్, ఉస్మాన్ లకి, అమ్మాయిలలో మొదటి బహుమతి వర్ష కి మరియు మిగితా 12 మంది విజేతలకు మెమెంటో బహుమతులను కందుల సంధ్యారాణి అందించారు ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ... ఆర్మీ, పోలీసు లాగానే ప్రతి పౌరుడు కూడా సమాజంలో అవాంఛిత సంఘటనలను ఎదుర్కోవాలి,అసంఘీక కార్యక్రమాలను అడ్డుకోవాలి అన్నా కూడా క్రమశిక్షణతో కూడిన శారీరక దృఢత్వం కచ్చితంగా ఉండాలని. ఇలా ప్రతి ఒక్కరూ సామాజిక భద్రతకు తోడ్పడితే సమాజం మరింత సురక్షితంగా, స్వేచ్ఛగా ఉంటుంది అని ఆకాంక్షించారులి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ... యువత ఖచ్చితంగా మీ శారీరక దృఢత్వం పెంచుకుంటేనే మానసికంగా కూడా దృఢంగా ఉంటారు. మానసికంగా దృఢంగా ఉంటే జీవితాన్ని మరింత క్రమశిక్షణతో, ప్లానింగ్ తో మలుచుకుంటారు. పొద్దున ఒక గంట సమయం కేటాయిస్తే ఆ ఎనర్జీ రోజంతా ఉంటుంది. మన మీద మనకు ఆత్మ విశ్వాసం కలుగుతుంది మెరుగైన సమాజ నిర్మాణానికి ఎంతగానో తోడ్పడుతుంది. జిమ్ అంటే మగ వారికే, పెళ్లి కాని వారికే అని సమాజంలో ఒక ఆలోచన గడ్డకట్టుకుపోయింది. కానీ వాస్తవానికి ఆడ, మగా, వయస్సు తో సంబంధం లేకుండా అందరూ జిమ్, వ్యాయామం చేయొచ్చు. ఇంటి దగ్గర కంటే ఇలా సాధారణ వ్యయం తో ఉన్న జిమ్ లకి వస్తె తోటి వారిని చూసి మనం కూడా ఇంకాస్త ఎక్కువ సమయం ఎక్కువ ఎనర్జీ తో వ్యాయామం చేయగలుగుతాము. జిమ్ కి రాని వారి కంటే జిమ్ కి వస్తున్న వారికి ఇమ్యూనిటీ పవర్ పెరిగి వ్యాధులు తట్టుకునే స్వభావం కూడా పెరుగుతుంది. ఒకప్పటి కంటే ఇప్పుడు మెరుగైన జిమ్ లు మన రామగుండం ప్రాంతంలో విరివిగా వెలిశాయి. అంతర్జాతీయ పరికరాలతో ట్రూ ఫిట్ జిమ్ సెంట్రల్ ఏసీ, గార్డెనింగ్ తో హైదరాబాద్ కి ధీటుగా, 300 మంది రెగ్యులర్ సభ్యత్వం తో అతి పెద్ద జిమ్ నిర్వహిస్తూ మంచి సేవలు అందిస్తున్నారు అని నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. పోటీ కార్యక్రమంలో మిగితా విజేతలుగా అభిరామ్, అభిలాష్ రెడ్డి, కిరణ్, సభినా, సౌజన్య, అనుష, నిలోఫర్, సమీరా, తబస్సుం లు బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజ్ పాషా, కిరణ్ గౌడ్, సుధాకర్, సంతోష్, ఫిరోజ్, బంటి, గోపి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయి దహనం



**అగ్నిధారన్యూస్ (రామగుండం కమిషనరేట్ గోదావరిఖని)** : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా 2021 సంవత్సరం నుండివివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 521.544 కిలోలను, యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని యఫ్.యస్.ఎల్. కొరకు శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజు కరీంనగర్ జిల్లా మానకొండూర్ వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీలి వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు 1,30,38,600/-రూపాయలు ఉంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు తెలిపారు.కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ సీపీ మరియు కమిటీ సభ్యులైన %జ%. రాజు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామగుండం, గోదావరిఖని ఎసిపి ఎం .రమేష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ జి. సతీష్ , మల్లేష్ అడ్మిన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన కేసులలో నిల్వ ఉన్న గంజాయిని ఈ రోజు దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు దురుద్దేశ్యంతో అక్రమార్జనలో భాగంగా అక్రమ గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం స్థానిక, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ కు కూడా అమలు చేసి జైలుకు పంపడం జరుగుతుందని, హెచ్చరించారు.ఈకార్యక్రమంలో అడిషనల్.డిసిపి అడ్మిన్ సి.రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, జైపూర్ ఎసిపి ఎ.వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఏ.ఆర్ ఏసిపి సుందర్రావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐలు దామోదర్ మల్లేశంలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది



**– ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన**

**అగ్నిధార న్యూస్ మంథని** :నేటి కాలంలో బాలికలకు చదువు ఎంతో ముఖ్యమైనదనీ, క్రమశిక్షణ తో కూడిన చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందనీ పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిని కల్పన అన్నారు.మంగళవారం మంథని లోని బాలికల జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ... తల్లిదండ్రులు ఏంతో కష్టపడి పిల్లలను కళాశాలకు పంపిస్తున్నారనీ, వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగాలన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్ దశ ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ఎవరి జీవితానికి వాళ్ళే బాద్యులు అవుతారని, కేవలం చదువు వల్లనే కలలను సాకారం చేసుకునే అవకాశం ఉందన్నారు. అధ్యాపకుల సూచనలు పాటించి ఉత్తీర్ణత లో ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు పాల్గోన్నారు.

**మెడికల్ క్యాంపు లో పాల్గొన్న అధికారిణి** ..ఎన్ టీ పీ సీ , రోహిణి ఫౌండేషన్ ఆద్వర్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన దంత వైద్య శిబిరంలో ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన పాల్గోన్నారు. క్యాంపు నిర్వహిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆమె స్వయంగా పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

# శ్రీ బిక్షేశ్వర స్వామి ఆలయంలో అఖండ భజన



**అగ్నిధార న్యూస్ మంథని** : మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్తీక మాసం మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం ఉదయం 6 గంటల వరకు ఈ అఖండ భజన కార్యక్రమాన్ని 24 గంటల పాటు నిర్వహిస్తున్నారు.ఈ భజన కార్యక్రమంలో పట్టణానికి చెందిన భక్తులు పాలీల వారిగా పాల్గొన్నారు.ఎంతో విశిష్టత కలిగిన పశ్చిమ ముఖంగా వెలిసిన శ్రీ భిక్షేశ్వేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 5 గంటల నుండి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం స్వామివారికి అభిషేక కార్యక్రమాన్ని, అలాగే సాయంత్రం హారతి, మంత్రపుష్పం కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గతంలో బోడగుడిగా పిలువబడే ఈ ఆలయానికి స్వర్గీయ మహావాది మిస్సయ్య గోపురం కట్టించారు. ఆయన కుమారుడు మహావాది నరసయ్య గోపుర నిర్మాణ పనులను దగ్గర ఉండి చేయించారు. ఎందరో ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఈ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ కాశీలో విగ్రహరూపకంగా ఉన్న శ్రీ దక్షిణామూర్తి ఇక్కడి బిక్షేశ్వర ఆలయంలో లింగరూపకంగా దర్శనమిస్తుంటారని ఈ ఆలయ ప్రాముఖ్యతను గురించి అనేక ప్రవచనాలలో తెలుపుతూ ఉండడం విశేషం. ఆలయ పూజారి పల్లి సంజీవ్ భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# ఉపాధి హామీ పనులు రైతులకు ఎంతో ఉపయోగకరం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** ఉపాధి హామీ పనులు రైతులకు ఎంతో ఉపయోగకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే ఎం నారాయణ అన్నారు. మంగళవారం మహమ్మదాబాద్ మండలం నంచర్ల లో ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉపాధి హామీ పనులు పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని అన్నారు. ఉపాధి హామీ పనులు రైతులకు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, అంబుర్స్ పర్సన్ సంతోష్, ఏపీవో హరిశ్చంద్రుడు, బాలముకుందం, యాదయ్య పాల్గొన్నారు.

# మందుబాబులకు మూడు రోజులు శిక్ష

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి ఎన్.మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం 13 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి శ్రీ మంజుల 13 మందికి 14,500/- రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన మామిడి రమేష్ కు పెద్దపల్లి కి చెందిన పంకజ్ అను వ్యక్తులకు రూ.500/- రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా మూడు రోజులపాటు జిల్లా కోర్ట్ పెద్దపల్లి లో క్లీనింగ్ పనులు చేయాలని తీర్పునిచ్చారు. బుధ, గురు శుక్ర వారాల్లో క్లీనింగ్ పనుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** భారత రత్న, రాజ్యాంగ పితామహుడు 1949సం నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాదాపు 75 సంవత్సరాలు అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 అమలు అయింది అయితే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యేక్క ఆశాలను సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం రాజ్యానికి కులం మతం జాతి భేదం లేదు అందుకే భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువులను ప్రచారం చేసినపుడే సమాజంలో హింసాత్మాక దాడులు, మత విద్వేషాలు తొలగిపొవాలని మన పిల్లలు విజ్ఞానవంతులుగా ప్రతి రంగంలోనూ పోటి పడి మరి మన హక్కులను సొంతం చేసుకున్నప్పుడే నిజమైన రాజ్యాంగం అమలులోకి వస్తుంది ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఈ రాములు, మాజీ యంపిపి శాంతిరంగ్య ,ఆర్యా వైశ్య జిల్లా అధ్యక్షుడు అనంతయ్య , మహబూబ్నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్ ,ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, మాజీ కో ఆప్షన్ రహీం, మాజీ సర్పంచ్ ఫాల్గుణ,డి. గోపాల్, కారోబార్ గోపాల్, మండల అధ్యక్షుడు అంబేద్కర్ నాగన్న, రవి నాయక్, రిటైర్ ముంతాజ్, ముసా, నీరటి యాదయ్య, అశోక్ రేడ్డి, ఆలి బాయి,లాలైయ్య ఫని, కేశవులు, గ్రామ యువకులు పాల్గొన్నారు

## వంట గ్యాస్ లీకేజితో మృతి



### 6.75 లక్షల చెక్కును అందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**అగ్నిదారన్యూస్ (ఎండపల్లి) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన బొడిగే మల్లేశం రెండు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు వంట గ్యాస్ లీకేజి జరిగి మృతి చెందగా వారికి గ్యాస్ ఏజెన్సీ నుండి మంజూరు అయినా 6 లక్షల 75 వేల 5 వందల రూపాయల చెక్కును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గ్యాస్ ఏజెన్సీ అధికారులు,మండల నాయకులతో కలిసి మృతుని భార్య మానసకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అందజేశారు.అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వసుధర ట్రెడర్స్ (పర్టీ సైడ్ %ఽ% సీడ్స్) షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని షాప్ ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ...



**అగ్ని ధార న్యూస్ (సంగారెడ్డి)**జిల్లా జహీరాబాద్ పట్టణం లో ధర్మ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించడం జరిగింది... అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డిఎస్పి జిల్లా అధ్యక్షులు మ్యాతరి మహేందర్ మహారాజ్, మాట్లాడుతూ 2000 సంవత్సరాల అంధకారం తర్వాత, ఈ దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలలు నిర్విరామంగా కృషి చేసి భారత రాజ్యాంగాన్ని రచించి ఆ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ లో 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదింప జేసిన సందర్భం, భారత ప్రజల జీవితాల్లో చెరగని ముద్రను వేసిందని భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజల మౌలిక జీవితాల్లో మార్పు కలిగి ప్రజలు మానవ మర్యాదల్ని, గౌరవాన్ని పొందుతూ జీవిస్తున్న ఈ సందర్భంలో భారత రాజ్యాంగం వల్ల లబ్ధి పొందిన ఈ దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి భారత రాజ్యాంగ రక్షణ ఆర్మీగా పనిచేయాలని రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే ప్రజాస్వామ్యానికి మనుగడ, ప్రజల జీవితానికి వికాసం కలుగుతుందని అన్నారు.

## పిసిసి అధ్యక్షుని కలిసిన విద్యార్థి సంఘం నాయకుడు కర్నాటి నందు రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**మంగళవారం గాంధీభవన్లో



తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రటరీ కర్నాటినందు కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇటీవల కాలంలో జరుగుతున్న సంఘటనలను పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వాలని విద్యార్థి నాయకులు విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలను సక్రమంగా వినియోగించుకోవాలని ప్రభుత్వ ఫలాలు ప్రతి విద్యార్థికి అందే విధంగా నాయకులు పనిచేయాలని వారన్నట్లు ఆయన తెలిపారు.

## చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండీడ్ :** గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉంది పరిపాలన అంశాలు కాకుండా స్వేచ్ఛ సమానత్వం హక్కులు సామాజిక ఆర్థిక బేధాలు వివక్ష లేకుండా ప్రజలను దేశంగా కలిపి ఉంచడంలో రాజ్యాంగానికి ఎంతో కీలక పాత్ర ఉంది. అయితే 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది ఈ రోజునే 2015 నుంచి భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నాం భారత రాజ్యంలో మూడు వందల తొంబై ఐదు ఆర్టికల్స్ ఎనిమిది షెడ్యూల్స్ ఇరవై రెండు భాగాలతో ఏర్పడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం గత ఏడు దశాబ్దాలుగా జరిగిన మార్పుల్లో ప్రస్తుతం భారత రాజ్యాంగంలో 448 ఆర్టికల్స్ 12 షెడ్యూల్స్ 25 భాగాలు ఉన్నాయి స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఈ రోజుకు ఉన్న ప్రాధాన్యత అటువంటిది భారత రాజ్యాంగం అనగానే ప్రతి ఒక్కరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గుర్తుకు వస్తారు రాజ్యాంగం కమిటీకి చైర్మన్గా ఉన్న అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పనకు నాయకత్వం వహించారు భారత రాజ్యాంగం





మూలాలు 1935 నాటికి భారత ప్రభుత్వ చట్టంలో ఉన్నాయి ఇది సర్వ భౌమ ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా దేశ భవిష్యత్తు నిర్వహించడానికి రూపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది అయితే ఇందుకు సంబంధించిన భారతదేశ స్వాతంత్రానికి కొన్ని నెలల ముందు 1946 డిసెంబర్ 6న రాజ్యాంగ పరిషత్ ఆవిర్భావం జరిగింది అప్పటి నుంచి 1949 నవంబర్ 26 వరకు రాజ్యాంగానికి ఒక రూపు తీసుకురావడానికి పెద్ద యుద్ధమే సాగింది రాజ్యాంగాన్ని రూపొందించినందుకు 1947లో కమిటీ ఏర్పడింది దానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షుడుగా ఉన్నారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాజ్యాంగం రాయడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బోయ మల్లేష్, కె.వెంకటయ్య,కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## 29న దీక్ష దివాస్ కార్యక్రమం ను విజయ వంతం చేద్దాం,

### జిల్లా బిఆర్ఎస్ ఇన్చార్జి దేవి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు ఎంఎల్ఏ చింత ప్రభాకర్ పిలుపు

**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి)** జిల్లా బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా ఈ నెల 29 దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం అని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జ్ దేవీప్రసాద్, అధ్యక్షతన ,జిల్లా పార్టీ అధ్యక్షులు ఎంఎల్ఏ చింతా ప్రభాకర్ అధ్వర్యంలో , బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశంలో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిలుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, మాజి జిల్లా పరిషద్ చైర్మన్ జైపాల్ రెడ్డి ,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివకుమార్, అంధోల్ మాజి శాసనసభ్యులు క్రాంతి కిరణ్ , నారాయణఖేడ్ మాజి శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, పాల్గొన్నారు. ముందు జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి,ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు... తదనంతరం వారు 29 నవంబర్ నాడు చేపట్టబోయే దీక్ష దివాస్ కార్యక్రమం ను గురించి మాట్లాడుతూ విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని ముద్ర వేసిన మహానాయకులు కేసీఆర్ ఒక్కరే 2001 లో బయలు దేరి అహింస మార్గాన రాష్ట్రం సాధించిన గొప్ప మేధావి మహానుభావుడు అని పేర్కొన్నారు నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం అన్నారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం.. అని అన్నారు ఈ సందర్భంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై ముఖ్య నాయకులతో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ,ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు గుర్తు చేయాలి-




అన్నారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజి ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి , జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ,కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## తాళ్ళ చెరువులో దూకి తల్లి,ఇద్దరు పిల్లల ఆత్మహత్య



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** : వనపర్తి పట్టణంలో మంగళవారం విషాదం చోటు చేసుకుంది.పట్టణంలోని గణేష్ నగర్ కు చెందిన నిరంజన్ పాషాకు భార్య నఫీజ్ బేగంతో పాటు ఒక కుమార్తె, ఒక కూమరుడు ఉన్నారు. భార్య నఫీజ్ బేగం(37) సోమవారం నిరంజన్ పాషాతో గొడవపడి కుమారుడు, కుమార్తెను తీసుకొని ఇంటి నుండి బయటికి వెళ్ళింది. తన ఇంటి సమీపంలోని తాళ్ళ చెరువులో ఆమెతో పాటు కుమారుడు హబీబ్ (7), కుమార్తె సనా బేగం (4) తో కలిసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం మధ్యాహ్నం నల్ల చెరువు వైపు నుంచి వెళుతున్న స్థానికులు చెరువులో వేలాడుతున్న ఒక మృతదేహాన్ని చూసి వెంటనే స్థానికులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై హరిప్రసాద్ ఘటన స్థలానికి చేరుకొని మూడు మృతదేహాలను వెలికి తీశారు. మృతి చెందిన వారి మృతదేహాలను స్థానికులు గుర్తుపట్టి విరి నివాసం సమీపంలోనే ఉందని సమాచారం ఇవ్వడంతో పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారి కుటుంబ సభ్యులతో కలిసి మృతదేహాలను వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.రోజు కళ్ళముందు తిరిగే చిన్నారుల మృత దేహాలను చూసిన గణేష్ నగర్ కాలనీవాసులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయంపై పట్టణ ఎస్సై హరిప్రసాధ్ ని వివరణ కోరగా కుటుంబ కలహాలతో ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఆర్టీఐ చట్టాన్ని సద్వినియోగించుకోవాలి వంటేపాక శ్రవణ్ కుమార్



**అగ్ని ధార న్యూస్ హైదరాబాద్:**సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వంటేపాక శ్రవణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి.. వంటేపాక శ్రవణ్ కుమార్ కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, అధికారుల్లో జవాబుదారీతనం కొరవడిందని ఆందోళన వ్యక్తంచేశారు. నిర్ణీత సమయం లోపు సమాచారం అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చని, ఇక్కడా స్పం దన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా రజినీ ప్రియ రెడ్డి,శివ,బత్తుల మహేష్ గౌడ్,నరేష్ గౌడ్ తపాల్గొన్నారు.

## పెద్దలు రూపొందించిన రక్షక కవచమే మా రాజ్యాంగం

### రాజ్యాంగంలో మార్పులు చేర్పులు చేసే అధికారం పార్లమెంటుకు ఉందా?

### గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** భారతీయులందరికీ సమాన హక్కు స్వేచ్ఛ కల్పిస్తూ పెద్దలు ఇచ్చిన ఒక రక్షకవచమే మన భారత రాజ్యాంగం అని నవంబర్ 26 భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన దినమని మంగళవారం అగ్ని ధార న్యూస్ తో వనపర్తి కాంటెస్ట్ మ్మెల్యే గంగవరం రామ కృష్ణా రెడ్డి అన్నారు. నవంబర్ 26న భారత రాజ్యాంగానికి ఆమోదం లభించింది అని, కావున నవంబర్ 26 ను సంవిధాన్ దివాస్ గా 2015 లో భారత ప్రభుత్వం ప్రకటించినది ఈ సందర్భంగా ఆయన అన్నారు. భారత రాజ్యాంగంలో మొదట 395ఆర్టికల్స్, 8 షెడ్యూల్ 22 విభాగాల తో ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం గా రూపొందింది, ప్రస్తుతం 470 ఆర్టికల్స్ 25 పార్ట్స్ 12 షెడ్యూల్ తో ఉందని, ఇది రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు కాలము, పూర్తి గా చేతిరాతతో ఇటాలిక్ ఫ్లో ప్లాంట్ అక్షరాల 64 లక్షల ఖర్చు చేసి రాశారని ఆయన అన్నారు. మొదట సోవియరెంట్ డెమొక్రిక్ రిపబ్లిక్ గా పేర్కొన్న భారత రాజ్యాంగం 1976లో ఇందిరా గాంధీ సోవియరెంట్ సోషలిస్ట్ సెక్యులర్ డెమొక్రటిక్ గా మార్చిందని దీనికి వ్యతిరేకంగా వచ్చిన ఫిర్యాదులకు, సుప్రీంకోర్టు తోసిపుచ్చి రాజ్యాంగం లోని మార్పులు చేర్పులను చేసుకునే అధికారము పార్లమెంటుకు ఉందని సమర్పించిందని ఆయన అన్నారు. పార్లమెంట్కు రాజ్యాంగంలో మార్పులు చేర్పులు చేసే హక్కు పార్లమెంట్ కు ఉన్నప్పుడు కాలము చెల్లిని నిబంధనలు కులాల మతాలవారీగా వారిగా ఉన్న రిజర్వేషన్లు అడ్డం పెట్టుకొని ధనికులు కూడా రిజర్వేషన్లు పొందుతున్నారని ఒక వ్యక్తి 100 సార్లకు పైగా రిజర్వేషన్లు పొందుతున్నాడని దీనిపైన పార్లమెంటు లో చర్చలు జరిపి మార్పులు చేసుకోవచ్చుగా? అని ఆయన ప్రశ్నించారు సమ సమాజాన్ని, బలమైన సోషలిజాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

## మద్యం మత్తులో లారీ డ్రైవ్ కేసు నమోదు




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లి వైపు ప్రయాణిస్తున్న లారీ డ్రైవర్ సాయంత్రం ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు. మద్యం మద్యం మత్తులో అతివేగంగా అజాగ్రత్తగా కర్రల లోడ్ తో ఉన్న లారీ ని డ్రైవరు జాతీయ రహదారిలో ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తూ వాహనదారులులను ఇబ్బంది లకు గురిచేస్తూ లారీ అదుపుతప్పి రోడ్డుపై నాట్యం చేస్తున్నట్లు డ్రైవ్ చేస్తూ నడపడం చేస్తున్నాడు అనే సమాచారం పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కు మేరకు వెంటనే సీఐ స్పందించి అక్కడికి చేరుకోని మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 360 పర్సెంటేజ్ రావడం జరిగింది.లారీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. మద్యం మత్తులో లారీ డ్రైవర్ ఎవరికీ ప్రమాదం జరగకుండా వెంటనే స్పందించి ఎంతో మంది వాహనాలకు, వ్యక్తులకు ప్రాణ, ఆస్థి నష్టం కలగకుండా స్పందించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, వారి సిబ్బంది కి వాహనదారులు, ప్రజలు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపి హార్షం

# సింగరేణి సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ లో.. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ఏర్పాటు

**అగ్ని ధార న్యూస్. మందమర్రి .నవంబర్ 26. :** సింగరేణి సోలార్ విద్యుత్ సద్వినియోగానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థ

సోలార్ విద్యుత్తును నిలువ ఉంచడమే లక్ష్యం.పైలెట్ ప్రాజెక్ట్ గా ఒక మెగావాట్ ప్లాంట్దీని ద్వారా.. ఏడాదికి రూ.1.6 కోట్ల విలువైన సోలార్ సద్వినియోగంప్రయోగాత్మకంగా మందమర్రి సోలార్ ప్లాంట్ లో ఏర్పాటుప్రయోగం సఫలమైతే, మరో 2 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ఏర్పాటు.. తద్వారా మొత్తం రూ.4.8 కోట్ల లబ్ధిసింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి.

సింగరేణి భవన్, నవంబర్ 25, 2024సోలార్ విద్యుత్ సద్వినియోగం, పొదుపు చర్యల్లో భాగంగా సింగరేణి సంస్థ మరో వినూత్న ఆవిష్కరణకు శ్రీకారం చుట్టింది. మందమర్రి సోలార్ ప్లాంట్ లో పగటిపూట ఉత్పత్తి జరిగి, వినియోగం తర్వాత ఇంకా మిగిలిన సోలార్ విద్యుత్ ను వృథాగా పోనీయకుండా బ్యాటరీలో నిలువ చేసే "బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను" పైలెట్ ప్రాజెక్ట్ గా ఏర్పాటు చేస్తోంది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ,ఎన్.బలరామ్ ఈ వినూత్న పద్ధతికి సంబంధించిన వివరాలను ఒక ప్రకటనలో తెలియజేశారు. మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ లో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న ఒక మెగా వాట్ నిలువ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ పద్ధతి వల్ల నెలకు రూ. 13 లక్షల విలువైన(ఏడాదికి రూ.1.6 కోట్ల) సోలార్ విద్యుత్ వృథా కాకుండా సద్వినియోగం కానున్నదని తెలియజేశారు.ఈ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం అయితే మరో రెండు మెగా వాట్ల సామర్థ్యం గల సిస్టమ్ లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నామని, తద్వారా నెలకు దాదాపు 40 లక్షల రూపాయల(ఏడాదికి రూ.4.8 కోట్ల) విలువైన సోలార్ విద్యుత్ సద్వినియోగం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మందమర్రిలో సింగరేణి సంస్థ తన గనుల విద్యుత్ అవసరాల నిమిత్తం 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను 2021 లో ఏర్పాటు చేసుకుంది. సొంత అవసరాల కోసం ఏర్పాటు చేశారు కనుక దీనిని "ఇన్ హౌస్ క్యాప్టివ్ ప్లాంట్" గా పేర్కొనడం జరుగుతుంది.ఈ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును మందమర్రి,శ్రీరాంపూర్ ఏరియాలలో ఉన్న మొత్తం 11 భూ గర్భ గనులు,4 ఓపెన్ కాస్ట్ గనులు, తదితర పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తూ వస్తున్నారు.



ఈ ప్లాంట్ ద్వారా రోజుకు సగటున ఒక లక్ష 34 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా దీనిలో సుమారు ఒక లక్ష 14 వేల యూనిట్ల విద్యుత్ ను కంపెనీ వినియోగిస్తుంది. కానీ ఇంకా మిగిలి ఉన్న సుమారు 20 వేల యూనిట్ల విద్యుత్ ను మాత్రం వినియోగించలేకపోతుంది.మధ్యాహ్నం వేళ కార్మికులకు భోజన విరామ సమయం ఉండడం, యంత్రాలు కూడా విశ్రాంతిలో ఉండటం వలన ఈ విద్యుత్ ను వాడలేకపోతున్నారు. ఫలితంగా ఈ విద్యుత్ స్థానిక సబ్ స్టేషన్ ద్వారా తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్) కు ఉచితంగా అందజేయాల్సి వస్తుంది.ఇన్ హౌస్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్ ద్వారా ఈ మిగులు విద్యుత్ రాష్ట్ర విద్యుత్ శాఖ లైన్లలో కలుస్తుంది. కనుక దీనికి డిస్కమ్ వారు ఎటువంటి ఛార్జీలు చెల్లించకుండా ఉచిత విద్యుత్తుగా పరిగణిస్తూ వాడుకుంటున్నారు.


ఈ విధంగా గ్రిడ్ కు ఉచితంగా వెళ్లిపోతున్న 20 వేల యూనిట్ల సోలార్ విద్యుత్ ను సద్వినియోగం చేయాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ దీనిని నిలువ ఉంచుకొని, తిరిగి అవసరమైనప్పుడు వినియోగించుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం (బి.ఈ.ఎస్.ఎస్.) ను ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవతో ఈ సిస్టం ఏర్పాటులో అనుభవం ఉన్న కంపెనీలను ఆహ్వానించడం జరిగింది.వీటిలో కాన్పూర్ కు చెందిన మెస్సర్స్ మార్స్ ఇండియా యాంటేనాస్ అండ్ ఆర్ ఎఫ్ సిస్టమ్స్ అనే ప్రైవేటు కంపెనీకి పైలెట్ ప్రాజెక్ట్ గా ఒక మెగావాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు పనిని అప్పగించారు. మరి కొద్ది రోజుల్లో ఈ సిస్టం ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఏర్పాటైతే మధ్యాహ్నం పూట వృథా అవుతున్న సోలార్ విద్యుత్ లో ఒక మెగావాట్ సామర్థ్యం గల విద్యుత్ ను బ్యాటరీ ఎనర్జీ సిస్టంలో నిలువ ఉంచి,రాత్రివేళ సింగరేణి అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ విధంగా నెలకు రూ.1 3 లక్షల విలువైన, సోలార్ విద్యుత్ ను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది.ఇది విజయవంతం అయితే మరో రెండు మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఇక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక మెగావాట్ (బి.ఈ.ఎస్.ఎస్.)కు దాదాపు 2.5 కోట్లు ఖర్చు అవుతుండగా.. మూడు మెగావాట్ల ప్లాంట్లకు అయ్యే వ్యయం దాదాపు రూ.7.5 కోట్లుగా అంచనా. సోలార్ విద్యుత్ సద్వినియోగం ద్వారా ఈ ఖర్చు రెండు సంవత్సరాల లోపే తీరినున్నది. సొంత సోలార్ ప్లాంట్ తో నెలకు నాలుగు కోట్ల రూపాయలు ఆదామందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయక ముందు శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలలో గల 15 గనుల అవసరాలకు నెలకు 13 కోట్ల రూ. లవిలువైన విద్యుత్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ నుండి కొనుగోలు చేస్తుండేది. కాగా 2021 ఏప్రిల్ 17 తేదీన 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన తరువాత నుండి నెలకు కేవలం 9 కోట్ల రూ.ల కరెంటు బిల్లులు మాత్రమే చెల్లిస్తుంది.అంటే సోలార్ ప్లాంట్ వల్ల నెలకు నాలుగు కోట్ల రూ. ల ఆదా చేకూరింది. ఇప్పుడు ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం విజయవంతం అయితే మరో రూ.4.8 కోట్ల ఆదా చేకూరనుంది. సోలార్ విద్యుత్ సద్వినియోగానికి, పొదుపుకు సంస్థ ఛైర్మన్ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయి

## బహిరంగ క్షమాపణ చెప్పాలి



### ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్.

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ సి.ఎస్.పి లో గత కొద్ది రోజుల క్రితం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కమిటి నాయకుల పై ఆరోపణలు చేస్తూ కార్మికుల పేరు తో వేసిన వాల్ పోస్టర్ పై నవంబర్ 26 లోపు చేసిన ఆరోపణలను నిరుపించాలని, బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి డిపార్ట్మెంట్ కమిటి పేరు తో వేసిన వాల్ పోస్టర్ పై ఇంత వరకు ఏఐటియుసి పై చేసిన ఆరోపణలను నిరూపించనందున వారు కార్మికుల కు, ఏఐటియుసి కి క్షమాపణలు చెప్పాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం సి.ఎస్.పి వన్ లో వేసిన వాల్ పోస్టర్ లో పేర్కొన్న ఆరోపణలు ఖండిస్తూ ఆయన కార్మకుల నుద్దేశించి మాట్లాడుతూ వాల్ పోస్టర్ లో పేర్కొన్న అంశాలు అసత్యమని, ఏదైనా కార్మికుల సమస్య ఉంటే గుర్తింపు సంఘం నాయకుల దృష్టికి గాని, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసుకోవాలని, కేవలం నిరాధారమైన ఆరోపణలు చేస్తూ బాధ్యత గల నాయకులను, అధికారులను వాల్ పోస్టర్ ద్వారా బద్నాం చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. వాల్ పోస్టర్ లో పేర్కొన్న ఆరోపణలు నిరూపించని వారు కార్మికులకు, ఏఐటియుసి కి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మికుల సమక్షంలో ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, బ్రాంచి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, సోహెల్, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేశ్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు బుడిమె సమ్మయ్య, జానీ మియా, కొత్వాల్ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రావుల పోశాలు, టి. వెంకట స్వామి, మద్దికుంట తిరుపతి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



**అగ్నిధార న్యూస్(సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గ ము,జహీరాబాద్ పట్టణంలో తపస్య జూనియర్ కళాశాలలో రోడ్ సైకాలజీ ప్రోగ్రాం నిర్వహించిన డా.పెద్దగొల్ల నారాయణ.జయ విజ్ఞాన భారతి సొసైటీ ఆధ్వర్యంలో లో తపస్య జూనియర్ కళాశాల విద్యార్థులకు తాను రాసిన "రోడ్డు భద్రత–అందులో మన బాధ్యత "అనే పుస్తకం నుండి మనం నిత్య జీవితంలో చాలా గంటల సమయం రోడ్డు ప్రయాణాల్లో గడుపుతుంటాము అందులో యువకులు,విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రయాణాలు చేస్తారు.సరైన రోడ్డు భద్రత పాటించకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుంది .ముఖ్యంగా అతి వేగం, రోడ్డు క్రాసింగ్, యూ టర్న్ , ఓవర్ టేక్,రోడ్ల పైన గుంతలు ఉంటే ఎలా ప్రయాణం చెయ్యాలి,వాహన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ ,పర్సనల్ ఆక్సిడెంట్ విషయాల పైన అవగాహన కల్పించారు.అంతే కాకుండా విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత మైన జీవనం గడుపలని,తెలియజేసారు.ఈ సందర్భంగా తపస్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ఎదగాలని గొప్ప,గొప్ప ఉద్యోగులుగా స్థిరపడలన్నారు. విద్యార్థులు విద్య తో పాటు సోషల్ ప్రోగ్రాం లలో కూడా పాల్గొని అన్ని రంగాల్లో విషయ పరిజ్ఞానం సంపాదించాలి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసాకులు శభాష్,రాజమౌళి,రాజు అనిల్,అలీ, నవీన్ జయ విజ్ఞాన భారతి జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు ఫహీం,కార్యదర్శి నితిన్, సభ్యులు రాథోడ్ మిథున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ హాల్ కు నిధులు కేటాయించండి.

### మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన గౌడ కులస్తులు.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ గుడి వద్ద అసంపూర్తిగా ఉన్న గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి జడ్జిల్లా శ్రీధర్ బాబుకు గౌడ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లె ఎల్లమ్మ గుడి వద్ద గత ప్రభుత్వ హయాంలో ఈ కమిటీ హాల్ కు 5 లక్షల రూపాయలు కేటాయించారు. ఐదు లక్షల రూపాయలతో బేస్మెంట్ పిల్లర్లు మాత్రమే అవినీతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం ఎటువంటి నిధులు కేటాయించకపోవడంతో ఆ కమ్యూనిటీ హాల్ అసంపూర్తిగా మిగిలిపోయింది. వెంటనే ఆ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయ్యే అందుకుగాను15 లక్షల రూపాయలు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబును వేడుకున్నారు. కమ్యూనిటీ హాల్ పూర్తి అయితే గౌడ కులస్తులకు అందుబాటులో ఉండి శుభకార్యాలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్ కమాన్ పూర్ గ్రామ గౌడ కుల సంఘం అధ్యక్షుడు నగునూరి నరసయ్య గౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్ ,వెంగలి రాజయ్య గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, మల్యాల సతీష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, వెంగలి తిరుపతి గౌడ్, బోరు కొప్పుల రమేష్. మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా ఉపాధ్యక్షునికి సన్మానం



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపికైన పూదరి సత్యనారాయణ గౌడ్ ను మంగళవారం బీఆరెస్ మండల నాయకులు శాలువా పూలమాలతో సత్కరించారు. సెపక్ తక్రా క్రీడాభివృద్ధికి కృషి చేయడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. మండల బీఆరెస్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో మండల బీఆరెస్ కన్వీనర్ తాటికొండ శంకర్, రామగిరి బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, ఎక్స్ ఎంపీటీసీ బోనాల వెంకటేష్, ఎక్స్ సర్పంచులు నీలం శ్రీనివాస్, ఆకుల గట్టయ్య, సెంటినరికాలనీ బీఆరెస్ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయి, నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, బొల్లెపల్లి శంకర్ గౌడ్, ఎలాబోయిన మూర్తి, తోట రాజకుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అగ్నిధారన్యూస్. మందమర్రి. నవంబర్ 26. :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. తేదీ ,26 నవంబర్ 2024 రోజున, 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మందమర్రి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో.. పురపాలక సంఘ సిబ్బందిచే రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ ఎం. సుమతి,రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్,మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సందీప్,సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు బి. శ్రీనివాస్,ఏ.రాణి,హెల్త్ అసిస్టెంట్ ఎం.ఏ. సమీర్,జూనియర్ అసిస్టెంట్లు ఈ. వసంత్,ఎన్.రాజ్ కుమార్, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం,డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి.శ్యామ్ బాబు,సిస్టం మేనేజర్ ఏ. శిరీష్,సిస్టమ్ అసిస్టెంట్ వి. ప్రభాకర్, తదితర మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఆర్పీలు పాల్గొనడం జరిగింది.

## మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో... 75 వ రాజ్యాంగ దినోత్సవం





**అగ్ని ధార న్యూస్. మందమర్రి.నవంబర్ 26. :** మందమర్రి పట్టణంలో జనరల్ మేనేజర్ కార్యాలయంలో "75 వ రాజ్యాంగ దినోత్సవం" ను ఘనంగా.. నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యాయని, భారత ప్రభుత్వం 26.11.2024 (రాజ్యాంగ దినోత్సవాన్ని) "హమారా సంవిధాన్, హమారా స్వాభిమాన్" అనే ప్రచార ట్యాగ్ లైన్ తో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు అన్నారు. ఈ సందర్భంగా జి.ఎం కార్యాలయ సిబ్బందిచే రాజ్యాంగ, (ప్రవేశిక) ను డి.వై పి.ఎం చదివిపించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి. ఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుసి మందమర్రి బ్రాంచెస్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, సి ఎం ఓ ఏ ఐ ట్రెజరర్ సుధారాణి, పర్సనల్ మేనేజర్ ఎస్ ఎస్ శ్యాంసుందర్, డి.వై.పి.ఎం ఎం.డి ఆసిఫ్ జి.ఎం కార్యాలయ హెచ్వోడీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ- ప్రతి ఒక్కరి బాధ్యత



### రామగుండం రెండవ డివిజన్ కార్పొరేటర్ రమణారెడ్డి

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** దేశ ప్రజాస్వామ్యానికి బలం భారత రాజ్యాంగం అని భారత రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం రెండవ డివిజన్ కార్పొరేటర్ రమణారెడ్డి పిలుపునిచ్చారు,. ఈ మేరకు సోమవారం రామగుండం కార్పొరేషన్ రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ దుర్గం నరసయ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించి భారత రాజ్యాంగం వర్ధిల్లాలని నినదించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం లేకపోతే మనం లేమని, రాజ్యాంగ రచనలో అంబేద్కర్ స్ఫూర్తి గొప్పదని కొనియాడారు. ప్రతి వ్యక్తికి న్యాయం, సమాన హక్కులు నిర్ధారించడం రాజ్యాంగం ద్వారానే సాధ్యమవుతోందన్నారు. జాతీయ ఐక్యత, సమగ్రతకు ఇదే శక్తిమంతమైన మంత్రమని చెప్పుకొచ్చారు. రాజ్యాంగం కేవలం వేదికపై ప్రదర్శించాల్సిన పుస్తకం మాత్రమే కాదని.. దాని ద్వారా ప్రజాజీవితానికి అత్యున్నత సహకారం అందించడం కీలకమని అన్నారు. భారత రాజ్యాంగం మన దేశానికి జీవనాడి అని అన్నారు. ఇది మనకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులకు హామీ ఇస్తుందన్నారు. దేశభక్తి గల పౌరులమైన మనమందరం.. ఇప్పుడు రాజ్యాంగ ధర్మాలను రక్షించే గురుతరమైన పనిని కలిగి ఉన్నామన్నారు. అందువల్ల, రాజ్యాంగంలోని ప్రతి ఆలోచనను రక్షించడానికి పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ్, కంమృద్దీన్, బిఆర్ఎస్ నాయకులు ఈదునూరి శ్రీకాంత్, కవితా రెడ్డి, సమతా సైనిక దళ్ నాయకులు ముడి మడుగుల సురేష్, చీమల ఆనంద్, దుర్గం లింగయ్య, చీదురు వసంతరావు, మాధర వేణి మధు, జిమ్మిడి శాంతి కుమార్, దేవ సహాయం దుర్గ, సంజీవ్, యాదగిరి, నరేష్ , రాణి స్థానిక మహిళలు, ఇందిరమ్మ కాలనీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## యువత చెడు వ్యసనాలనుంచి దూరంగా వుండాలి

**హైదరాబాద్ :** యువత గంజాయి, డ్రగ్స్లాంటి మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసకావద్దని మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి అన్నారు. నాచారం లో జాన్సన్ గ్రామర్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు నాచారం పోలీసులు, సైబర్ క్రైమ్, నార్కోటిక్ సంయుక్తంగా సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు భానిసకాకుండా ఏకాగ్రతతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అపరిచిత వ్యక్తులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. షీ టీమ్స్ ప్రాముఖ్యత, నిర్వహించే విధులు, ఫోక్సో చట్టాలు, సోషల్ మీడియా, సైబర్ సెక్యూరిటీ, డయల్ 100 ప్రాముఖ్యతపై వివరించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడిరచిన వెంటనే డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు వారి బాగోగులతో పాటు సరైన మార్గంలో వెళ్తున్నారో లేదో చూడాలని సూచించారు.

## విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**హైదరాబాద్ :** సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నాడు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి చంపా పేట చౌరస్తాలో ట్రాఫిక్ నియమాలపై ప్ల కార్డులతో ప్రదర్శన నిర్వహించారు. హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. హెల్మెట్ ధరించాలని, మైనర్లు డ్రైవ్ చేయకూడదని, సీటు బెల్టు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లకూడదని పోలీసులు సూచించారు. చిన్న చిన్న నిబంధనలను నిర్లక్ష్యం చేస్తే విలువైన ప్రాణాల్ని పోగొట్టుకోవాల్సి వస్తోందని ఇన్స్పెక్టర్ నర్సింహ నాయక్ తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు సత్యనారాయణ. వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ నుంచి స్వర్ణపాదుకల పల్లకి యాత్ర

**హైదరాబాద్ :** దేశంలోనే తొలిసారిగా జరగబోయే శ్రీ రామ దీక్ష మరియు స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర మన భాగ్యనగరం నుండే జరుగబోతుంది. మొట్టమొదటిసారిగా రామరాజ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ రామ దీక్ష.. మహాద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దైవ భక్తితో పాటు దేశభక్తిని పెంపొందించాలని ఆశయంతో, యువతీ యువకులందరు రామదీక్షను చేపట్టాలనే సదుద్దేశంతోనే... రామరాజ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువులు, మహర్షులు తెలిపిన విధంగా శ్రీరాముని గొప్పతనాన్ని ఈ లోకానికి, మన భావి తరాలకు అందించాలననే సదుద్దేశంతో.. రామ దీక్ష కార్యానికి శ్రీకారం చుట్టాము..అసలు రామదీక్షను ఎందుకు తీసుకోవాలని ఒకసారి ఆలోచిస్తే అనేక ప్రాథమిక విషయాలు బోధపడతాయి ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకుంటూ దేశభక్తిని కూడా యువతలో నింపుకునేలా ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది రామరాజ్యం ఫౌండేషన్.. ఆనాడు రావణుడి సంహారం తర్వాత విభీషణుడు లంక నుంచే రాజ్య పరిపాలన చేయాలని అక్కడి ధన భాండాగరంతో రాజ్యాన్ని పరిపాలించాలని శ్రీరాముడు పై ఒత్తిడి తెచ్చినా. అందుకు శ్రీరామచంద్రుడు నిరాకరిస్తూ, భారత ప్రజలందరికీ దేశభక్తిని, భరత జాతి గొప్పతనాన్ని ఆనాడే ఈవిధంగా చాటాడు.. జనని జన్మభూమిశ్చ స్వర్గదపీ గరియేసి.. అని మాతృభూమిపై ఉన్న మమకారాన్ని దేశభక్తిని చాటుకున్నాడు... ఆ శ్రీరామ తత్వాన్ని ఆ వారసత్వాన్ని తిరిగి మన యువతలో, పరిపూర్ణంగా నింపుకునేందుకు రామదీక్షకు సంసిద్ధమయింది రామరాజ్యం ఫౌండేషన్... ఈ మహా దీక్షలో యువత వందలాదిగా వేలాదిగా లక్షలాదిగా తరలి రామదీక్షకు సంసిద్ధులై రావాలి. శ్రీరామచంద్రుడు దేశభక్తి చాటిన విధానాన్ని రామదీక్షతో మనమంతా చాటే విధంగా మన భాగ్యనగరంలోని లంగర్ హౌస్ లోని రామలీల మైదానం, మచు కుందా నది తీరం నుండి అయోధ్య నగరానికి కాలినడకన స్వర్ణ మయమైన రామ పాదుకలను పల్లకిలో మోసుకుంటూ, పాదయాత్ర చేస్తూ అయోధ్య నగరాన్ని కాస్త పలకరించి వద్దాం అని పిలుపునిచ్చారు సుమారు 300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈనెల 17వ తేదీ బాపు ఘాట్ వద్ద మొదలైన పాదయాత్ర అయోధ్యకు చేరేవరకు 301వ తేదీ అవుతుందని నిర్వాహకులు తెలిపారు...

## రాజ్యాంగ సూత్రాలను తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ధ్వజమెత్తిన ఎంఎల్ఏ హరీష్ రావు**

**ఆసిఫాబాద్ :** వాంకిడి గురుకులంలో ఫుడ్ పాయిజన్ వల్ల బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వారి గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మితో సహా ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు మండిపడ్డారు. హరీష్ రావు తన సోషల్ మీడియా ఖాతాల్లో వీడియోలతో సహా పోస్టు చేశారు. తల్లిదండ్రుల ఆవేదనను ప్రపంచానికి చూపేందుకు వెళ్తున్న మీడియాను సైతం గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో బారికేడ్లు వేసి అడ్డుకోవడం అప్రజాస్వామికం, మీడియా స్వేచ్చను హరించడమేనని దుయ్యబట్టారు. వాంకిడి గురుకుల విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ తప్పేం లేదన్నట్లు వ్యవహరించినంత మాత్రాన విద్యార్థిని ప్రాణం తీసిన పాపం ఊరికే పోదన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం అంటూ దేశ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటున్నాం కానీ, ఆ రాజ్యాంగ సూత్రాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తుంగలో తొక్కుతుందని ధ్వజమెత్తారు. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజా ప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియాపై కఠిన ఆంక్షలు. ఇదేమి రాజ్యం అని సిఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.

## వైద్య ఖర్చులకు సాయం అందించిన వీహెచ్ఆర్ ఫౌండేషన్



**కమాన్ పూర్** సమీర్ అనే యువకునికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సహాయాన్ని వి హెచ్ ఆర్ వారు అందించారు. రామగుండం నియోజకవర్గం 27 వ డివిజన్ గాంధీనగర్ కి చెందిన, సమీర్ రహమతుల్లా(18) అనే యువకుడు కుటుంబ పరిస్థితుల దృశ్య చదువును మధ్యలోనే ఆపేసి చిన్న చిన్న పనులు చేసుకుంటూ, క్యాటరింగ్ సర్వీసులో పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు, అయితే ఇటీవల తన పనికి వెళ్లి విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో స్థానిక కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, అయితే తలకు బలమైన గాయం కావడం వల్ల ఇప్పుడే వైద్యులు ఏం చెప్పలేని పరిస్థితి, ఇంత చిన్న వయసులో కుటుంబాన్ని పోషించే బాధ్యత తీసుకున్న ఆ యువకునికి, వి హెచ్ ఆర్ ఫౌండేషన్ బాసటగా నిలిచింది, 27 వ డివిజన్ ఫౌండేషన్ ఇంచార్జ్ ఎన్ యుగేందర్ అభ్యర్థన మేరకు ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం 10000/- రూపాయలను అందించాలని రామగుండం ఫౌండేషన్ టీం సభ్యులకు ఆదేశించారు, వారి ఆదేశానుసారం ఫౌండేషన్ రామగుండం ఇన్చార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో ఆ మొత్తాన్ని యువకుని కుటుంబ సభ్యులకు అందించారు, ఈ కార్యక్రమంలో వి హెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు , సదానందం, రాకేష్ మహమూద్, షఫీ లతోపాటు, స్థానిక మహిళ భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం.

**పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాపాడుకుందాం.**

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.**

**దేశ వ్యాప్త ఆందోళన లో భాగంగా నిరసన వ్యక్తం చేసిన కాంట్రాక్టు కార్మికులు.**

**సివిల్ డిపార్ట్మెంట్ వద్ద జరిగిన నిరసనలో ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,**

**కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్.**




**అగ్నిధార న్యూస్,(రామగుండం):** దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు, నిరసన వ్యక్తం చేయాలని దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు లో బాగంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ వద్ద కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ లు పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గం దేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఏఐటీయుసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, సమ్మెలు చేసి 44 కార్మిక చట్టా లను సాధించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం ఇట్టి చట్టాలను నాలుగు కోడు లుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు. ఇట్టి కార్మిక కోడులు పరిశ్రమల్లో యాజమాన్యాలు అమలు చేస్తే సంఘటిత, అసంఘటిత కార్మికులు తీవ్రంగా నష్టపోతారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా కొత్త లేబర్ కోడుల అమలు వల్ల కార్మికుల్లో అభద్రతా భావం పెరిగే ప్రమాదం ఉందని, ఇప్పటికే దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు పారిశ్రామిక వాడల్లో, పట్టణ ప్రాంతాల్లో శ్రామికులు ఎక్కువగా శ్రమ దోపిడికి గురవుతున్నారని, కొత్త లేబర్ కోడుల వల్ల చట్ట బద్ధమైన కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినాలు దక్కవని వారు పేర్కొన్నారు. బిజెపి తీసి కొచ్చిన ఈ బిల్లు 2020 లోనే చట్టం గా రూపొందినప్పటికిని, దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో అవి ఇంకా అమలు కాలేదని వారు పేర్కొన్నారు. ఐతే మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక కోడులను అమలు చేయాలన్న సంకల్పాన్ని పదేపదే గుర్తు చేస్తుందని వారు ఆరోపించారు. సింగరేణి లో వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులు చాలిచాలని వేతనాలతో కుటుంబాలను పోషించేందుకు అనేక అవస్తలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, సౌకర్యాలు కల్పించాలని, కార్మిక బీమా అమలు చేయాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కాంట్రాక్టు కార్మికుల కు ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 28 న జరిగె స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో ఏఐటియుసి నాయకులు సోహెల్, పర్లపెల్లి రామస్వామి, తాని రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో అత్యంత ప్రతిభ కనబరిచిన మంథని చిన్నారి వైదిక

**చిన్నారి వైదిక ను అభినందిస్తున్న పలువురు**






**మంథని :** మంథని వాస్తవ్యులు, హైదరాబాద్ పట్టణంలోని మణికొండలో నివాసం ఉంటున్న సముద్రాల శ్రీధర్-శ్యామల కూతురు చిన్నారి వైదిక హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించినటువంటి కూచిపూడి నృత్య కల ప్రదర్శనలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి పలు అవార్డులను సొంతం చేసుకోవడం జరిగింది. శ్రీ రాజరాజేశ్వర భారత కళాసేవ సమితి,కీర్తి అకాడమీ అత్యంత ప్రతిష్టాత్మకంగా కార్తీకమాస సంగీత నృత్య మహోత్సవం 2024 ను కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.మన ప్రాచీన కలలు కనుమరుగైపోతున్న రోజుల్లో చిన్నారి తల్లిదండ్రులు వైవిధ్యంగా ఆలోచించి కూచిపూడి నాట్యం పై మక్కువతో దృష్టి ఆకాడమీ కూచిపూడి నిర్వాహకులు ఉపాధ్యాయురాలు చల్ల బిందు శ్రీ ప్రేరణతో కూచిపూడి నాట్యంలో మంచి శిక్షణ అందించి తమ పాపను ఈ కలలో ప్రోత్సహించిందని చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మేధావులు,రాజకీయ ప్రముఖులు సముద్రాల వేణు గోపాలచారి,మాజీ మంత్రి చింతపట్ల వెంకటాచారి ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో అత్యంత అద్భుత ప్రతిభ కనబరిచిన చిన్నారులకి అవార్డులు ప్రధానం చేసి సత్కరించారు.కూచిపూడి డాన్స్ అకాడమీ లో శిక్షణ తీసుకున్న చిన్నారి వైదిక అద్భుతమైన కళా ప్రదర్శన కనబరిచి అత్యంత ప్రతిభ పురస్కార అవార్డులు అయినటువంటి స్వర్ణ,నంది కార్తిక శివ,నాట్య కళా మంజీరా అవార్డు సాధించడంతోపాటు,ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చిన్నారి చోటు సంపాదించింది.ఈ అవార్డు పొందడం పట్ల చిన్నారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు,దృష్టి అకాడమీ నిర్వాహకులు లతోపాటు పలువురు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

**మంథని :** 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రఘోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు గోటికారి కిషన్ జీ, విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్, , కాంగ్రెస్ నాయకులు మంథని శ్రీనివాస్, ఐలి శ్రీనివాస్,సీనియర్ సిటిజన్ తాటి బుచ్చన్న గౌడ్,రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ బూడిద రాజయ్య, మాజీ వార్డు సభ్యుడు టక్కే గారి కిట్టన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, బిజెపి నాయకులు సత్య ప్రకాష్, సబ్బని సంతోష్, బోయిని నారాయణ, ప్రజా సంఘాల నాయకుడు వేల్పుల సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**మెడికల్ సూపరెండెంట్ రాజశేఖర్**

**మంథని :** మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ సూపరెండెంట్ రాజశేఖర్ కోరారు. డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆగస్టు నెలలో ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. సింగిల్ యూసెజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామన్నారు. డయాలసిస్ సేవలు అందుకుంటున్న రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉంచుతున్నామని మెడికల్ సూపర్డెంట్ రాజశేఖర్ తెలిపారు.

## భారత రాజ్యాంగ పీఠిక మన దేశ ఔన్నత్వానికి ప్రతీక

**రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు**



**మందమర్రి :** మంచిర్యాల రాముని చెరువు కట్ట రీడింగ్ రూమ్ ఆవరణలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 75వ, భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పలువురు వాకర్స్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వాకర్స్ నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న, రాజ్యాంగ సభ ఆమోదించిందని దేశమంతా ఒక్కటే అందరికీ అన్ని సమాన హక్కులు కల్పించే సమానత్వానికి నిలువుటద్దం రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా మహోన్నతమైనదని రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. భారత రాజ్యాంగ పీఠిక మన దేశ ఔనత్వానికి ప్రతీక అని ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో విశిష్టమైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అని పెద్ద పెట్టున నినాదాలు చేసి, అందరికీ భారత రాజ్యాంగ 75వ, దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆకుల సత్యన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, కార్యదర్శి పి. రామ్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి లాల్ కుమార్, సలహాదారులు కార్యవర్గ సభ్యులు, వోజ్జల మనోహర్, ఓడేటి కృష్ణారెడ్డి, కె.వి కృష్ణారావు, దండే మధు, మార్కండేయ, రామ్ రెడ్డి, లక్ష్మణరావు, టీచర్స్ గోలి మనోహర్ రావు, రామ్ రెడ్డి, లక్ష్మణ్ రావు, డాక్టర్ త్రినాధరావు, డాక్టర్ విశ్వేశ్వర రావు, డాక్టర్ మూర్తి, కే. రమణ, మల్లేష్, ఎన్ ఆర్. శ్యామ్,జి తిరుపతి, జి. సత్యనారాయణమూర్తి, దుర్గం లక్ష్మణ్, మొగిలి, విగ్నేష్ బోడకుంట, నవీన్, రాజిరెడ్డి, గొడిసెల రాజారాం, పాయల మల్లన్న, పర్వతాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్ కు పోలీసులు అనుమతి ఇస్తలేరు

**కరీంనగర్ :** కరీంనగర్ లో దీక్ష దివస్ పై బిఆర్ఎస్ సన్నాహాక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు సుంకె రవిశంకర్,రసమయి బాలకిషన్ తదితరులు హాజరయ్యారు. మాజీమంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేసిఆర్ అరెస్టు అయిన 29న అలుగునూరులో దీక్షా దివస్ నిర్వహిస్తాం. దీక్షా దివస్ కేటీఆర్ హాజరు కానున్నారు. దీక్ష దివస్ కు పోలీసులు అనుమతి ఇస్తలేరు. అనుమతి కోసం పోలీసుల దగ్గరికి మళ్ళీ వెళ్తాం. రాజకీయ కార్యక్రమం కాదు,తెలంగాణ ఆత్మ గౌరవ దీక్ష ఇది. తెలంగాణ సాధించు కోవడానికి మరో సారి గజ్జె కట్టాలి. ఎవరు ఆపిన దీక్ష ధివాస్ ఆగదు... అలుగునూర్ చౌరస్తా లోనే జరుగుతుందని అన్నారు. వేలా సంఖ్యలో దీక్ష దీవస్ కు బిఆర్ఎస్ కార్యకర్తలు హాజరు అవుతారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆరు గ్యారెంటీ లు ఇచ్చే వరకు వదిలి పెట్టే ప్రసక్తి లేదు. బీసీ డిక్లరేషన్ ఏమైంది? పార్టీ వీడి కాంగ్రెస్ కు వెళ్ళిన వాళ్ళు నేడు గోస పడుతున్నారు. క్యాడర్ ను తయారు చేసే దమ్ము బిఆర్ఎస్ పార్టీ కి ఉందని గంగుల కమలాకర్ అన్నారు. .

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com